TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

సోమవారం ఫిబ్రవరి 2, 2026 | సంపుటి :01 | సంచిక :18 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




# రీఫామ్ ఎక్స్‌ప్రెస్‌కు..

## కొత్త శక్తినిచ్చిన బడ్జెట్: ప్రధాని మోదీ



కేంద్ర బడ్జెట్ 2026-27 పై ప్రధాని మోదీ స్పందించారు. ఈ పద్దు 140 కోట్ల మంది ఆకాంక్షలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇది సంస్కరణల ప్రయాణాన్ని బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించారు. మూలధన వ్యయానికి, వృద్ధికి మధ్య సమతూకం పాటించారని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రశంసలు కురిపించారు. వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గనిర్దేశనం చేస్తుందని, ఇది చరిత్రాత్మక బడ్జెట్ అని కొనియాడారు. "బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేశారు. 2047 మిషన్ లక్ష్యాల అనుగుణంగా ఈ బడ్జెట్ ఉంది. త్వరలో ఇండియా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది" అని చెప్పారు.

ప్రభుత్వ సంస్కరణల అజెండాను రీఫామ్ ఎక్స్‌ప్రెస్‌గా పిలిచిన మోదీ .. ఆ ఎక్స్‌ప్రెస్‌కు బడ్జెట్ కొత్త శక్తిని అందించిందని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు యువతకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తాయన్నారు. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మాత్రమే ఉండిపోవాలని భారతీయులు అనుకోవడం లేదని, సాధ్యమైనంత వేగంగా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇక ఈ పద్దు మహిళా సాధికారతకు నిదర్శనంగా ఉందని, వరుసగా తొమ్మిదిసార్లు దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టి నిర్మలాసీతారామన్ రికార్డు సృష్టించారని ప్రధాని మోదీ కొనియాడారు.

## బడ్జెట్ తర్వాత 30 మంది విద్యార్థులను కలవనున్న నిర్మలమ్మ..



కేంద్ర ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను ఆదివారం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌ను లోక్‌సభకు సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో బడ్జెట్ విధి విధానాలు, రూపకల్పన విషయాలను తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కొంతమంది విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల నుంచి 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపాయి. 2లో..

# టెక్ కంపెనీలకు గుడ్‌న్యూస్..

# 2047 వరకు 'ట్యాక్స్ హాలిడే'



దిల్లీ: కృత్రిమ మేధ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భారత్‌ను ప్రపంచ హబ్‌గా మార్చేందుకు కేంద్ర బడ్జెట్ లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రతిపాదనలు చేశారు. భారత్‌లోని డేటా సెంటర్లను వాడుకొని ప్రపంచ వ్యాప్తంగా క్లౌడ్ సేవలు అందించే విదేశీ కంపెనీలకు 2047 వరకు 'ట్యాక్స్ హాలిడే'ను ప్రతిపాదించారు. ఈ ప్రకటన.. దేశీయంగా డేటా సెంటర్ల ఏర్పాటును వేగవంతం చేయడంతో పాటు క్లౌడ్ కంప్యూటింగ్‌కు భారత్‌ను ఎగుమతి హబ్‌గా మార్చనుంది. ఉపాధి అవకాశాలకు కూడా ఊతమివ్వనుంది. 2లో..

## వేంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఈ జన్మలోనే అనుభవిస్తారు: చంద్రబాబు

- పవిత్రత కాపాడటమే లక్ష్యం: బాధ్యతలు చేపట్టిన వెంటనే తిరుమల పవిత్రతను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని, అందులో భాగంగానే సమర్థులైన అధికారులను నియమించామని తెలిపారు.
- కల్తీ నెయ్యి వివాదం: ఎన్‌డీడీబీ నివేదికలో జంతు కొవ్వులు ఉన్నాయని తేలిన తర్వాతే తాను ఆ విషయంపై మాట్లాడానని స్పష్టం చేశారు.

2లో..

## కేంద్ర బడ్జెట్‌తో ఆంధ్రప్రదేశ్‌కు గణనీయమైన మేలు: మంత్రి లోకేశ్



2లో..

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం..

## ఎంపీలంతా కేంద్రంపై ఒత్తిడి పెంచాలి: భట్టి



- రీజినల్ మెడికల్ హబ్‌ల జాబితాలో తెలంగాణ పేరు లేకపోవడం.
- యునెస్కో గుర్తించిన రామప్ప దేవాలయం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమ్మక్క-సారలమ్మ జాతరకు నిధులు కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
- విఫలమైన విన్నపాలు: సీఎం రేవంత్ రెడ్డితో కలిసి అనేకసార్లు ప్రధానిని, కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు.
- ఎంపీలకు పిలుపు: రాష్ట్రానికి జరిగిన ఈ అన్యాయంపై రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఎంపీలందరూ కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్: కేంద్ర బడ్జెట్ తెలంగాణను నిరాశకు గురి చేసిందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈసారి బడ్జెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు ఉంటాయని భావించినా.. ఈ ఏడాది కూడా అదే జరిగిందని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా.. ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయోజనం లేదని విమర్శించారు. మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ఆశించామన్నారు. బయోఫార్మాపై ఫోకస్ చేశారని.. 2లో..

## తెలంగాణకు 3 హైస్పీడ్ రైళ్లు..

### మెట్రో గురించి ప్రత్యేకంగా ఉండదు: కిషన్ రెడ్డి



దిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ముందుకు తీసుకెళ్లేలా బడ్జెట్ రూపకల్పన చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన దిల్లీలో విలేకర్లతో మాట్లాడారు. రైతులకు అండగా నిలిచేందుకు ఎరువుల రాయితీని కేంద్ర ప్రభుత్వం పెంచిందని చెప్పారు. ఎరువులపై రాయితీ వల్ల తెలంగాణ రైతులు కూడా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ గతేడాది కంటే ఈసారి పెరిగిందన్నారు. 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### నాలుగున్నర గంటల పాటు కేసీఆర్‌ను ప్రశ్నించిన సిట్





- త్వరగా నిద్రపోవడం, యోగా, వ్యాయామం, మరియు ఉదయం నడక.
- మట్టి కుండ నీరు తాగడం, ఆహారాన్ని నమిలి తినడం.
- నవ్వు, మౌనం, సంతృప్తి, మరియు సానుకూల దృక్పథం.
- నిస్వార్థ ప్రేమ, ఇతరులకు సహాయం చేయడం మరియు కుటుంబంతో సమయం గడపడం.

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సిట్ విచారణ ముగిసింది. హైదరాబాద్ నందినగర్‌లోని ఆయన నివాసంలో నాలుగున్నర గంటలకు పైగా సిట్ అధికారులు ప్రశ్నించారు. కేసీఆర్ విచాణను సిట్ అధికారులు ఆడియో, వీడియో రికార్డు చేశారు. విచారణ అనంతరం నందినగర్ నుంచి సిట్ అధికారులు వెళ్లిపోయారు. నందినగర్‌లోని కేసీఆర్ ఇంటి వద్దకు బీఆర్ఎస్ నేతలు భారీగా చేరుకున్నారు. బాల్కనీలో నిలబడి పార్టీ శ్రేణులకు కేసీఆర్ అభివాదం చేశారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల గురించి ప్రస్తావించారు. పార్టీకి క్షేత్రస్థాయిలో చాలా బాగా ఉందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కేసీఆర్ సమావేశమయ్యారు.

## ఏపీకి కేటాయింపులు..

### నిర్మలమ్మ బడ్జెట్ భేష్: రామ్మోహన్ నాయుడు



దిల్లీ: వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ దేశాభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, రైతులు, యువత మీద ప్రత్యేక దృష్టి పెట్టారని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ప్రశంసలు కురిపిస్తూ ప్రకటన విడుదల చేశారు. విదేశీ యాత్రలపై పన్ను తగ్గింపు.. పౌర విమానయాన రంగానికి మరింత ఊతమిస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి వికసిత్ భారత్ లక్ష్యాలను మరింత వేగంగా చేరుకునేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. పౌర విమానాల విడిభాగాలపై పన్ను తగ్గించడంతో పాటు, శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి కోలుకునేలా తోడ్పాటు అందివ్వడం శుభపరిణామం అన్నారు.నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్థిరమైన ఆర్థిక విధానంతో పాటు పెట్టుబడులు, సంస్కరణలపై బలమైన దృష్టి పెట్టడం ద్వారా, భారతదేశానికి మరింత ప్రగతిని, 2లో..

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
సోమవారం ఫిబ్రవరి 2, 2026

# కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్..

» వాస్తవాలను విస్మరించారన్న రాహుల్
» నిరుద్యోగం, రైతుల కష్టాలను ప్రభుత్వం విస్మరించిందని రాహుల్ ఆరోపణ
» స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్
» ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ
» మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య




**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు.
ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. "ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు... వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు. దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు ఇతర విపక్ష నేతలు కూడా బడ్జెట్‌పై పెదవివిరిచారు. వృద్ధిని పునరుద్ధరించడానికి, ఉపాధి కల్పించడానికి ఇందులో సరైన సంస్కరణలు లేవని విమర్శించారు.
సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరో అడుగు ముందుకేసి, స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమని ఆరోపించారు. "బీజేపీ బడ్జెట్ ఫలితం ఇదిగో.. షేర్ మార్కెట్ భారీగా కుప్పకూలింది. ఆదివారం మార్కెట్ తెరుస్తారా లేదా అన్నది ప్రశ్న కాదు, అది ఇంకా ఎంత పడిపోతుందన్నదే అసలు ప్రశ్న అని మేము ముందే చెప్పాం" అని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని, కమీషన్లు దక్కించుకోవడానికి, బీజేపీ సొంత వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడానికే దీన్ని రూపొందించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ఇది బీజేపీ తరహా అవినీతికి కంటికి కనిపించని లెక్కల చిట్టా" అని అఖిలేష్ అభివర్ణించారు.
అనియంత్రితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం సమయంలో పన్ను ఉపశమనం కల్పించకపోవడం 'పన్ను దోపిడీ' కిందకే వస్తుందని ఆయన విమర్శించారు. సంపన్నులకు వ్యాపారం, ప్రయాణాల కోసం పదుల రకాల మినహాయింపులు ఇచ్చి, నిరుద్యోగులకు మాత్రం 'ఆశల ఖాళీ పళ్లెం' చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలు పూర్తిగా మోసపోయినట్లు భావిస్తున్నారని, పేదలు మరింతగా కుంగిపోతున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు టెలిస్కోప్‌తో వెతికినా తమ కోసం ఇందులో ఏమీ కనిపించలేదని, ఇది తీవ్ర నిరాశాజనకమైన, దారుణమైన బడ్జెట్ అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు.

# అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం - పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**భారతీయ వెలుగు,తూ.గో. జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
సిఎం చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు చర్యలు తీసుకోవాలని యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఆదివారం అనపర్తి దేవి చౌక్ సెంటర్లో టిడిపి నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేయగా తెలుగు మహిళలు దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం దేవి చౌక్ నుండి పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్ర చేసి ఎస్ఐ శ్రీను నాయక్ కు అంబటి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), సిరసపల్లి నాగేశ్వరరావు, అనపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు, ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, నల్లమిల్లి సూబ్బారెడ్డి,మేడపాటి సత్యనారాయణ రెడ్డి (అన్నవరం) తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర !



**భారతీయ వెలుగు తిరుపతి ప్రతినిధి**
తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్రకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ముద్దాడ రవిచంద్ర 1996 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, విభజనానంతర ఏపీలోనూ పలు కీలక బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వహించారు. గతంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గా, సంక్షేమ శాఖ కార్యదర్శిగా, ఆర్థిక శాఖలో కీలక బాధ్యతల్లో పనిచేశారు. ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు.
పరిపాలనపై పట్టు, వివాదరహితుడనే పేరున్న రవిచంద్రను తిరుమల వంటి సున్నితమైన యంత్రాంగంపై పర్యవేక్షణ కోసం ప్రభుత్వం ఎంచుకుంది. పూర్తిస్థాయి ఈవోను నియమించే వరకు ఆయన ఈ అదనపు బాధ్యతలను నిర్వర్తించనున్నారు. అశోక్ కుమార్ సింఘాల్ ప్రస్తుతం ఈవోగా ఉన్నారు. ఆయతే ఆయన వైసీపీ హయాంలోనూ ఈవోగా ఉన్నారు. కానీ ఆ సమయంలో కల్తీ నెయ్యి స్కాం జరిగినా.. పట్టించుకోలేదని సిట్ తేల్చింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సిట్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. సిట్ చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసిన వారిలో మాజీ ఈవో ధర్మారెడ్డితో పాటు బాలాజీ ఉన్నారు. వీరు ఇప్పటికే రిటైర్ అయ్యారు. సర్వీసులో ఉన్న సింఘాల్ ఇప్పుడు యాధృచ్ఛికంగా మరోసారి టీటీడీలోనే ఉండటంతో బదిలీ చేయక తప్పలేదు.

# అంబటి వ్యాఖ్యలు ఖండించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి/రామవరం):**
సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ఆంధ్రప్రదేశ్ కి జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు దారుణమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రామవరం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బూతుల పార్టీ వైఎస్ఆర్సిపిలో ఆణిముత్యం, బూతు మాటలు డాన్సులు,మురికి భాషతో ప్రత్యేక ఇమేజ్ తెచ్చుకున్న వ్యక్తి అంబటి రాంబాబు అని విమర్శించారు.ఏపికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న లోకేష్ పై జోగి రమేష్ తప్పుడు మాటలు మాట్లాడటం దేనికి సంకేతమని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వైసీపీ నాయకులు మూడేళ్ల తర్వాత అధికారం మాదే అనే భ్రమలో ఉన్నారని నాలుగు రోజుల క్రితం జరిగిన ఇండియా టుడే మూడ్ ఆఫ్ ది నేషనల్ సర్వేలో ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఏపీలో ఓటమికి మరికొన్ని సీట్లు పెరుగుతాయని తేల్చినట్లు నల్లమిల్లి చెప్పారు. వైసిపి ఒకటి లేదా రెండు ఎంపీ సీట్లకు మాత్రమే పరిమితం అవుతుందని దేశం,రాష్ట్రంలో అంతకంటే భారీ మెజార్టీతో ఎన్డీఏ కూటమికి వస్తుందని సర్వేలో చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఈ సమావేశంలో యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి, జనసేన నేత రావాడ నాగు, ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి,సిరసపల్లి నాగేశ్వరరావు,సర్పంచులు గొల్లు హేమ తులసి (కుతుకులూరు),గిరడా గంగాభవాని (రామవరం) తదితరులు ఉన్నారు.

# బ్యాలెన్స్ కుదిరింది... కేంద్ర బడ్జెట్‌పై మంత్రి నారా లోకేశ్

- కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన మంత్రి నారా లోకేశ్
- భారత్ ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ప్రశంసలు..
- ఏపీకి క్రిటికల్ మినరల్ కారిడార్, హైస్పీడ్ రైలు వంటివి లబ్ధి చేకూరుస్తాయి
- పెట్టుబడులను ఆకర్షించి, ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడి




**భారతీయ వెలుగు ప్రతినిధి అమరావతి**
కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. ఇది దేశ వృద్ధికి, దీర్ఘకాలిక ఆశయాలకు అనుగుణంగా ఉన్న సమతుల్య బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. ఈ బడ్జెట్‌ను రూపొందించిన ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.
ఈ బడ్జెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు గణనీయమైన ప్రయోజనాలు చేకూరనున్నాయని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, క్రిటికల్ మినరల్ కారిడార్, హై-స్పీడ్ రైలు కనెక్టివిటీ, డేటా సెంటర్లకు పన్ను ప్రోత్సాహకాలు వంటి కీలక ప్రతిపాదనలు రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. వీటితో పాటు ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి ప్రోత్సాహం, పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం వంటివి ఏపీకి సానుకూల అంశాలని పేర్కొన్నారు.
కేంద్ర బడ్జెట్‌లోని ఈ అవకాశాలను అందిపుచ్చుకుని రాష్ట్రంలో పెట్టుబడులను వేగవంతం చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించి, ఆంధ్రప్రదేశ్ తదుపరి దశ వృద్ధికి బాటలు వేస్తామని ఆయన వివరించారు. ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

# 3335.83 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యం 12 న బహిరంగ వేలం: డిఎస్ఓ వి పార్వతి



**భారతీయ వెలుగు,తూ.గో..జిల్లా ప్రతినిధి (రాజమహేంద్రవరం/అనపర్తి):**
తూర్పుగోదావరి జిల్లా పరిధిలో నిత్యావసర వస్తువుల చట్టం, 1955 క్రింద 6-ఏ కేసుల్లో స్వాధీన పరుచుకున్న కొవ్వూరు డివిజన్ కు చెందిన 1734.32 క్వింటాళ్లు, రాజమహేంద్రవరం డివిజన్ చెందిన 1601.51 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి వి పార్వతి తెలిపారు. జాయింట్ కలెక్టర్ (కలెక్టర్ పౌరసరఫరాలు) వై మేఘా స్వరూప్ ఆదేశాల మేరకు ఈ నెల 12 మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు) ఛాంబర్ వద్ద వారి సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. ఇందులో పాల్గొనేవారు ఈనెల 11 న జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఉంచిన శాంపిల్ పిడిఎఫ్ బియ్యాన్ని పరిశీలించుకోవచ్చని వేలం రోజు రూ.50 వేలు ధరావత్తు రాజమహేంద్రవరం డివిజన్, కొవ్వూరు డివిజన్ కు విడివిడిగా చెల్లించి నిర్ణీత నమూనాలో దరఖాస్తులు సమర్పించాలని డీఎస్ఓ వి పార్వతి తెలిపారు. జివిస్టి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లో రైస్ నమోదు అయి ఉండాలని, 6-ఏ కేసులు పెండింగ్లో ఉన్నవారు వేలంలో పాల్గొనడానికి అనర్హులని పార్వతి పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రదాత కేసీఆర్ నివాసానికి నోటీసులు అతికించడం అనైతికం...సింధం శ్రీకాంత్ యాదవ్



**భారతీయ తెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి స్వయంగా వెళ్లి ఆహ్వానం అందించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నోటీసుల విషయంలో మాత్రం కేసీఆర్ ఆచూకీ తెలియనట్టుగా గోడలకు నోటీసులు అతికించి వెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది సింధం శ్రీకాంత్ యాదవ్ హైదర్‌నగర్ అంబేద్కర్ స్టాచ్యూ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తీవ్రంగా విమర్శించారు.
గత రెండు సంవత్సరాలుగా సిట్టు విచారణ పేరుతో బిఆర్ఎస్ పార్టీ నాయకులను పిలిపించి గంటల తరబడి కూర్చోబెట్టడం అడిగిన ప్రశ్నలే అడిగి వేధింపులకు గురిచేయడం ఒకరకంగా ప్రతిపక్షాన్ని అణిచివేయడమేనని ఆయన ఆరోపించారు. విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపే తప్ప నిజాలు బయట పెట్టే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు.
రెండు సంవత్సరాలు గడిచినా ఎవరి ఫోన్లు ఎవరు ట్యాప్ చేశారు ఎవరి ఆదేశాల మేరకు జరిగిందో ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి జవాబుదారీతనం ఉండాలని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విచారణ పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని విచారణ పేరుతో వేధించడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయ లబ్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడుతున్న నాటకమే ఇదని విమర్శించారు. ఈ నాటకాన్ని ప్రజలు ఇప్పటికే పసిగట్టారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పక చెబుతారని న్యాయవాది సింధం శ్రీకాంత్ యాదవ్ హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు మక్కా శ్రీనివాస్, ఎండి కలీం, వెంకటేష్ యాదవ్, సుబ్బరాజు, షేక్ షరీఫ్, అబ్దుల్ సత్తార్, వెంకట్రావు, నిధి కుమార్ విష్ణు, సంజీవ్ రెడ్డి, రబ్బాని, నరేందర్ రెడ్డి, రామ్ చందర్, అబ్దుల్ హమీద్, చంద్రశేఖర్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వి వెంకటపతిరాజు పుట్టినరోజు వేడుకలు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధికి చెందిన వి వెంకటపతి జన్మదిన సందర్భముగా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు పురేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ రాజు నిండా 100 సంవత్సరాలలో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుని



ప్రార్థిస్తూ అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో ఎల్లప్పుడూ మాతో సరదాగా ఉండాలన అన్నారు. ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి రాజుతో కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జి. నర్సింగ్ రావు సూర్యనారాయణ జి. ప్రసాద్ లక్ష్మణ్ గణేషు సుధాకర్ రెడ్డి రమేష్ అఖిల్ సురేష్ మురళి తదితరులు పాల్గొని వెంకట్ రాజు కి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలి... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తరచూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని తద్వారా మరణించేవరకు ఆరోగ్యంగా జీవించవచ్చని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ అభిమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జంగా శ్రీధర్ ఆధ్వర్యంలో మోతి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండిరమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 400 మందికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ నిర్వహించడం ద్వారా పేద ప్రజలకు సేవ చేసినట్లు అవుతుందన్నారు. సామాజిక బాధ్యతగా ప్రజలు సైతం ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బూతు రాక్షసులకు భయం పుట్టించాల్సిందే!

**భారతీయ వెలుగు గుంటూరు ప్రతినిధి**
చంద్రబాబుపై అంబటి రాంబాబు తిట్టిన చిట్ల అంశం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమయింది. ప్రభుత్వం మారిన తర్వాత జుగుప్సాకరమైన భాషకు చోటు లేకుండా ప్రభుత్వం చేసింది. అంతుముందు ఐదేళ్ల పాటు ఎన్ని తిట్లను టీడీపీ నేతలు తిన్నా.. చంద్రబాబు కుటుంబాన్ని కించపరిచినా.. ప్రతీకారం తీర్చుకోవాలని అనుకోలేదు. అందర్నీ కంట్రోల్ లో ఉంచారు. కానీ వైసీపీ నేతలు ఇది చేతకాని తనం అనుకుంటున్నారు. చేతకాని తనాన్ని ప్రజల ముందు పెట్టి తమ విచ్చలవిడి తనాన్ని చూపించాలనుకుంటున్నారు. తమను ఎవరూ ఏమీ చేయలేరని నిరూపించాలని అనుకుంటున్నారు. చట్టపరంగా ఎదుర్కోవడం అనేది చేతకానితనం కాదు అనేది ఇప్పుడు ప్రభుత్వం, వ్యవస్థలు చూపించాల్సి ఉంది. అంబటి రాంబాబే కాదు మరొకరు ఏ పార్టీ వారైనా అలా మాట్లాడాలంటే.. భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలి.

**చట్టప్రకారమే వెళ్లడం చేతకానితనం కాదు!**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐదేళ్ల పాటు అరాచక పాలన, అసభ్య పదజాలంతో అట్టుడికిపోయింది. ప్రభుత్వం మారిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత హుందాతనంతో, ఎక్కడా ప్రతీకార రాజకీయాలకు తావులేకుండా పరిపాలనను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో టీడీపీ నేతలు ఎన్ని అవమానాలు భరించినా, చంద్రబాబు తన శ్రేణులను కంట్రోల్‌లో ఉంచి వ్యవస్థల ద్వారానే పరిష్కారం వెతికారు. కానీ, ఈ హుందాతనాన్ని వైసీపీ నేతలు తమ చేతకానితనం గా భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అందుకే మాజీ మంత్రి అంబటి రాంబాబు వంటి నేతలు మరోసారి గీత దాటి, బూతులతో విరుచుకుపడుతూ రాజకీయాలను జుగుప్సాకరంగా మారుస్తున్నారు.

**వ్యవస్థలకు బహిరంగ పరీక్ష!**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన



పరమపదించిన తల్లిదండ్రులపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. ఇంత జరుగుతున్నా, అరెస్టు చేస్తే చేసుకోండి అని ఆయన చేస్తున్న సవాళ్లు చూస్తుంటే.. ప్రభుత్వం తమను ఏమీ చేయలేదన్న ధీమా లేదా అరెస్టు ద్వారా సానుభూతి పొందాలన్న వికృత వ్యూహం కనిపిస్తోంది. చట్టపరంగా వెళ్లడం అంటే చేతకానితనం కాదు, ప్రజాస్వామ్య గౌరవం అని ఇప్పుడు ప్రభుత్వం , పోలీస్ వ్యవస్థలు చేతల్లో చూపించాల్సిన సమయం ఆసన్నమైంది. లేకపోతే, ఈ బూతు రాక్షసులు మరింతగా రెచ్చిపోయి రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉంది.

**అంబటికి ఇచ్చే ట్రీట్ మెంట్ ఒక హెచ్చరిక కావాలి!**

అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన జ్వాలలు మిన్నంటుతున్నాయి. గుంటూరులో ఆయన ఇంటిపై జరిగిన దాడులు ప్రజల్లో ఉన్న ఆగ్రహానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంలో దాడులు పరిష్కారం కాదు.. చట్టం ఇచ్చే శిక్షే శాశ్వత పరిష్కారం. భవిష్యత్తులో ఏ పార్టీ నేత అయినా ఇలాంటి భాష వాడాలంటే వణికిపోయేలా కఠినమైన చర్యలు తీసుకోవాలి. లడ్డూ ప్రసాదం కల్తీ కేసుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ ఈ అసభ్యకర అస్త్రం ప్రయోగించినట్లు స్పష్టమవుతోంది. తమ నేతలను అరెస్టు చేయించి, తద్వారా అల్లర్లు సృష్టించి ప్రభుత్వంపై అపవాదు వేయాలన్నది వారి ప్లాన్. ప్రభుత్వం ఈ కుట్రను చిత్తు చేస్తూనే, అంబటి రాంబాబుకు చట్టం రుచి చూపించాల్సి ఉంది. వ్యవస్థలు తన పని తాను చేస్తున్నాయని .. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఏం జరుగుతుందో చూపించాల్సి ఉంది.

**కనీవినీ ఎరుగని శిక్షే ఏకైక మార్గం**

అంబటి రాంబాబు చేసిన ఈ నేరపూరిత వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తిని దూషించడం మాత్రమే కాదు, ఇది రాష్ట్ర గౌరవాన్ని, రాజకీయ సంప్రదాయాలను కాలరాయడమే. అందుకే, కేవలం నామమాత్రపు కేసులు కాకుండా, ఆయన చేసిన వ్యాఖ్యల తీవ్రతకు తగ్గట్టుగా, చట్టంలోని గట్టి సెక్షన్ల కింద కఠిన శిక్ష పడేలా చూడాలి. ఈ బూతు రాక్షసులను కంట్రోల్ చేయాలంటే అంబటి రాంబాబుకు వేసే శిక్షే ఒక మైలురాయిగా నిలవాలి. అప్పుడే ఏపీ రాజకీయాల్లో మళ్లీ హుందాతనం నెలకొంటుంది. లేకపోతే వైసీపీ రాక్షస మూకలు రెచ్చిపోతూనే ఉంటాయి.

## ఇంట్లో కేసీఆర్ విచారణ వీధిలో బీఆర్ఎస్ నిరసన



**భారతీయ వెలుగు హైదరాబాద్ ప్రతినిధి**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ సిట్ అధికారులు మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రశ్నిస్తున్నారు. పూర్తి స్థాయిలో రికార్డెడ్ విచారణ జరుగుతోంది. విచారణ కోసం కేసీఆర్ రెండుగంటల ముందుగానే ఫామ్ హౌస్ నుంచి నందినగర్ నివాసానికి చేరుకున్నారు. మధ్యాహ్న భోజనం పార్టీ నేతలతో కలిసి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి ఎక్కడైతే వ్యూహరచన చేశానో అదే గదిలో సిట్ విచారణను ఎదుర్కోవడంపై భావోద్వేగానికి గురైనట్లుగా పార్టీ నేతలు చెప్పారు.
సిట్ విచారణ ప్రారంభమయ్యే సమయానికి కుటుంబసభ్యులను తప్ప మిగతా అందర్నీ బయటకు పంపేశారు. మరో వైపు తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు నిరసనలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ తో పాటు కొన్ని చోట్ల బీఆర్ఎస్ నేతలు నిరసనలు చేపట్టారు. తెలంగాణ జాతిపితపై కక్ష సాధిస్తున్నారని ఆరోపణలు చేశారు. కొన్ని చోట్ల ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో చిన్నపాటి ఉద్రిక్తత ఏర్పడింది.
కేసీఆర్ విచారణ రాత్రి పొద్దుపోయే వరకూసాగే అవకాశాలు ఉన్నాయి. గతంలో కేటీఆర్, హరీష్ రావులను ఉదయం పిలిచారు. సాయంత్రం ఏడు గంటల వరకూ ప్రశ్నించారు. మొత్తంగా వారిని చెరో ఏడు గంటల పాటు ప్రశ్నించారు. సంతోష్ రావును కూడా అలాగే ప్రశ్నించారు కానీ ఆయనను మధ్యాహ్నం పిలవడంతో .. అర్థరాత్రి వరకూ విచారణ జరిగింది. కేసీఆర్ విచారణ అర్థరాత్రి వరకూ సాగకపోవచ్చని భావిస్తున్నారు.

## ఎల్‌బీఎస్ నగర్‌లో నీటి సమస్యకు కంచి మహేందర్ శాశ్వత పరిష్కారం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



ఎన్నాళ్లుగానో ఎల్‌బీఎస్ నగర్‌లో కొనసాగుతున్న తీవ్రమైన తాగునీటి సమస్యకు, బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ తన కార్యాచరణతో శాశ్వత పరిష్కారం చూపారు. అధికారులను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పలుమార్లు ఆశ్రయించినా పట్టించుకోని పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా గమనించిన కంచి మహేందర్, రాజకీయాలు పక్కనపెట్టి తన వ్యక్తిగత నిధులతో బోరు వేయించి, పంప్‌ను ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు నిరంభించేందుకు ముందుకు వచ్చి ఆదివారం ప్రారంభించారు. ఈ చర్యతో ఎల్‌బీఎస్ నగర్ ప్రజలకు ఎన్నాళ్లుగా ఉన్న నీటి సమస్యకు శాశ్వత ఉపశమనం లభించింది.
ఈ కార్యక్రమం స్థానికులు కంచి మహేందర్ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.
**ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ,**
మాటలు కాదు మార్పు కావాలనీ ఫతేనగర్ ఎలా మారిందో ఈ బోరు పంప్ ప్రజల జీవితాల్లో తీసుకువచ్చిన మార్పే దానికి నిదర్శనం అని స్పష్టం చేశారు.
ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రభుత్వం చేతులెత్తేసిన చోట ప్రజల పక్షాన నిలబడి, సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం చూపిన నాయకత్వానికి కంచి మహేందర్ ప్రతీకగా నిలిచారని స్థానిక ప్రజలు కొనియాడారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ కై సమ్మక్క-సారమ్మలకు మొక్కులు

▪ బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో,**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకై వనదేవతులైనటువంటి సమ్మక్క సారమ్మలకు మొక్కులు చెల్లించుకున్నామని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం మేడారం సమ్మక్క సారమ్మ లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ. గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి సమ్మక్క సారమ్మల చల్లని దీవెనలతో బహుజనులకు రాజ్యాధికారం రావాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన ముఖ్య లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆ దిశగా బహుజనలకు శక్తిని ప్రసాదించాలని అమ్మవార్లను పూజించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లు యెలి కట్టె విజయ్ కుమార్ గౌడ్, ఎస్ దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరు శేఖర్ గంగపుత్ర , సింగం నాగేష్ గౌడ్, బాలగొని వెంకటేష్ గౌడ్, పోతగని ఐలేన్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్: క్రీడారంగానికి భారీ ప్రోత్సాహం.. ఒలింపిక్స్ లక్ష్యంగా కీలక నిర్ణయాలు

- » కేంద్ర బడ్జెట్‌లో క్రీడారంగానికి భారీగా పెరిగిన కేటాయింపులు
- » మరో పదేళ్లపాటు ఖేలో ఇండియా మిషన్ కొనసాగింపునకు ప్రతిపాదన
- » దేశీయంగా క్రీడా పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు ప్రత్యేక చొరవ
- » భవిష్యత్ ఛాంపియన్ల కోసం రూ. 10,000 కోట్లతో నావీజు గ్రోత్ ఫండ్
- » 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయాలు

**భారతీయ వెలుగు న్యూ ఢిల్లీ**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం నాడు ఢిల్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో క్రీడారంగానికి పెద్దపీట వేశారు. క్రీడా బడ్జెట్ కేటాయింపులను పెంచడం, దేశీయంగా



క్రీడా పరికరాల తయారీని ప్రోత్సహించడం, ఖేలో ఇండియా మిషన్‌ను మరో పదేళ్లపాటు పొడిగించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2030 కామన్వెల్త్ గేమ్స్, 2036 ఒలింపిక్స్ నిర్వహణకు భారత్ బిడ్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, "నాణ్యమైన, తక్కువ ధరకే క్రీడా పరికరాలను అందించే గ్లోబల్ హబ్‌గా ఎదిగే సత్తా భారత్‌కు ఉంది" అని అన్నారు. క్రీడా పరికరాల తయారీ, పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రతిపాదించారు. మీరట్, జలంధర్ వంటి క్రీడా పరికరాల తయారీ కేంద్రాలకు ఇది మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు. భవిష్యత్ ఛాంపియన్లను తయారు చేసేందుకు రూ. 10,000 కోట్లతో ప్రత్యేకంగా ఒక ఎస్ఎంఎస్ గ్రోత్ ఫండ్‌ను కూడా మంత్రి ప్రతిపాదించారు.
ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో మంచి ఫలితాలు వస్తున్నాయని, ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే దశాబ్ద కాలానికి "ఖేలో ఇండియా మిషన్"ను ప్రారంభిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. క్రీడల ద్వారా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కూడా మెరుగవుతాయని ప్రభుత్వం విశ్వసిస్తోంది.
**కేటాయింపుల వివరాలు**
తాజా బడ్జెట్‌లో క్రీడా మంత్రిత్వ శాఖకు నిధులను పెంచారు. ఖేలో ఇండియా కార్యక్రమానికి బడ్జెట్‌ను రూ. 800 కోట్ల నుంచి రూ. 1000 కోట్లకు పెంచారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI) బడ్జెట్ రూ. 815 కోట్ల నుంచి రూ. 830 కోట్లకు, జాతీయ క్రీడా సమాఖ్యల బడ్జెట్ రూ. 340 కోట్ల నుంచి రూ. 400 కోట్లకు పెరిగింది. అయితే, క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు కేటాయింపులను రూ. 42.65 కోట్ల నుంచి రూ. 37 కోట్లకు తగ్గించారు.

## కృష్ణ భక్తి కల్గివుండడమే యోగము

**-విభీషణ్ ప్రభుజీ జహీరాబాద్, భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 1:**
శ్రీకృష్ణ భగవానుని పట్ల భక్తి కలిగి ఉండి కృష్ణ భక్తి రస భావితులైన వారే యోగులని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ మందిరం ప్రతినిధి విభీషణ్ ప్రభుజీ వ్యాఖ్యానించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక సాయిరాం కాలనీలో 192వ నగర సంకీర్తన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రవచించారు. ఊహ కల్పితమైన విషయాలను అన్వేషిస్తూ కాలాన్ని వృధా చేయకుండా భగవన్నామాన్ని జపిస్తూ మనః శాంతిని పెంపొందించుకోవాలని హితవు పలికారు.కృష్ణ పరమాత్మ యందు గల భక్తి భావం చేత ఇంద్రియాలన్ని నిగ్రహించబడుతాయని పేర్కొన్నారు. మండుతున్న అగ్ని సమస్తాన్ని భస్మీపటలంచేయు రీతిగా యోగి హృదయస్థులైన వారు సర్వ పాపములను భస్మము చేసుకొంటారని అంబరీష మహారాజు వృత్తాంతాన్ని సోదాహరణంగా వివరించారు. జీవికి ఉన్న వాక్కుతో భగవన్నామ ఉచ్చారణ, చేతులతో మందిరం శుభ్రపరచడం, చెవుల ద్వారా దేవుడి కథలు వినడం, కన్నుల ద్వారా సుందరమైన



మదనమోహన రూపాన్ని తిలకించడం, ముక్కు ద్వారా దేవుడి పాదాల వద్ద ఉంచిన పూవుల వాసన గ్రహించడం, నాలుక ద్వారా భగవంతునికి అర్పించిన తులసి దళాల రుచిని చూడడం, ప్రయాణాల ద్వారా దైవదర్శనం లాంటివి చేయడం యోగ పరిధిలోనివేనని చెప్పారు. కలియుగ మహామంత్రాన్ని వీలైనన్ని ఎక్కువసార్లు జపించే విధంగా భక్తులు తమ ప్రయత్నాన్ని కొనసాగించాలని సూచించారు. అంతకు ముందు కృష్ణ కీర్తనలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు. రసరమ్య గీతాలకు అనుగుణంగా భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వంలో మునిగిపోయారు. అనంతరం జన్మదినాన్ని జరుపుకుంటున్న సంకీర్తన సభ్యులు జానారెడ్డి, ప్రవీణ్ లను భక్తులు ఆశీర్వదించారు.



హుగ్గెల్లి లోనూ ఘనంగా పల్లె సంకీర్తన
జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆదివారం నాడు 157వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన పల్లె సంకీర్తన లో గ్రామస్థులు ఆంజనేయ స్వామి మందిరం నుండి శోభయాత్రగా బయలు దేరి గ్రామ వీధుల గుండా జాతీయ రహదారికి చేరుకొంది. శోభాయాత్ర ఆసాంతం భక్తిపూర్వక గీతాలను ఆలపిస్తూ సాగింది. చిన్నారులు నృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం జానారెడ్డి అందజేసిన ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు.

## పర్యాటకమా... వట్టి నాటకమా..?

- » పర్యావరణ సమతుల్య జిల్లాగా వికారా(మ్)బాద్
- » ఉన్నతా ధికారుల ఉరుకులాటలు
- » కళ్ళు అప్పగించి ప్రేక్షకులుగా చూడటమే స్థానిక ప్రజల వంతు

**భారతీయ వెలుగు: వికారాబాద్, బ్యూరో, ఫిబ్రవరి:1,**
పర్యాటకమా... పాలకులు ఆడిచ్చినట్లు అధికారులు ఆడుతున్న వట్టి నాటకమా..? అంటూ వికారాబాద్ జిల్లా ప్రజలు పర్యాటక అభివృద్ధి పై గతంలో ప్రారంభించిన వదిలేసిన ఎన్నో ప్రాజెక్టుల మాదిరిగా ఇది అంతే నెమో అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జరిగితే మాత్రం అనంత గురులు పూర్వ వహిభవాన్నీ సంతరించుకొని పర్యావరణ సమతుల్య జిల్లాగా వికారా(మ్)బాద్ మారుతుందని, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.
ఉన్నతా ధికారుల ఉరుకులాటలు
కళ్ళు అప్పగించి ప్రేక్షకులుగా చూడటమే స్థానిక ప్రజల వంతుగా మారిందని, గత అనుభవాలను, కేరెల్లి, జైదుపల్లి, గోధుమ గూడ, చిట్టం పల్లి గ్రామాల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ తెలంగాణ డా. సి.సువర్ణ, ఐఎఫ్ఎస్.డాక్టర్ ప్రియాంక వర్గీస్, ఐఎఫ్ఎస్. చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్,చార్మినార్ సర్కిల్, రంజిత్ కుమార్ నాయక్, ఐఎఫ్ఎస్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, తెలంగాణ ఫారెస్ట్







డెవలప్మెంట్ కార్పొరేషన్ వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న ఎకో టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. దీనిలో భాగంగా అనంతగిరి అర్బన్ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల ను పరిశీలించారు. నగర్ వన్ యోజన పథకం కింద కొడంగల్ రేంజ్ లో అప్పాయిపల్లి అర్బన్ పార్క్, పరిగి రేంజ్ లో జాఫర్ పల్లి అర్బన్ పార్క్, తాండూర్ రేంజ్ లో గొట్లపల్లి అంతారం అర్బన్ పార్క్, వికారాబాద్ రేంజ్ లో అనంతగిరి అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కాడా నిధులతో కోడంగల్ రేంజ్ లో బొంరాస్ పేట్ లో మరొక అర్బన్ పార్క్ ఏర్పాటు పనులు చురుకుగా సాగుతున్నాయని డా. సి. సువర్ణ తెలిపారు. వికారాబాద్ రేంజ్, మోతుకుపల్లి సెక్షన్, ఎన్కతల గ్రాస్ లాండ్స్ ను పరిశీలించారు. ప్రైవేటు క్వారీలో పొదిగిన అరుదైన పక్షి జాతికి చెందిన ఇండియన్ రాక్ ఈగిల్-ఔల్ (బుబో బెంగాలెన్సిస్) ను గుర్తించిన వైల్డ్ లైఫ్ ఫొటో గ్రాఫర్ మనోజ్ విట్టేపు ఆ పక్షి పరిరక్షణకు సహకరించి, వాటి పిల్లలు ఎగిరి పోయే వరకు క్వారీ పనులను ఆపి, వాటి సంరక్షణకు సహకరించిన క్వారీ యజమాని ఎన్. లక్ష్మారెడ్డిని ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. వికారాబాద్ లో ఎకో టూరిజం అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని డాక్టర్ ప్రియాంక వర్గీస్ అన్నారు. పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు కలిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వికారాబాద్ జిల్లా సుపెరింటెండ్ ఆఫ్ పోలీస్, శ్రీమతి స్నేహ మెహ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి జి. జ్ఞానేశ్వర్, వికారాబాద్ రేంజ్ ఆఫీసర్ కె.శ్యామ్ కుమార్, అటవీ శాఖ అధికారుల పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం...

**– జేఎన్టీయూసీ లో రెసోనెన్స్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్**




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఇంటర్మీడియట్ తర్వాత విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ వృత్తిపరమైన అవకాశాలపై అవగాహన కల్పించేందుకు రెసోనెన్స్ జూనియర్ కళాశాలలు కూకట్పల్లిలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో 'కెరీర్ క్లారిటీ కాన్క్లేవ్ అండ్ ఎక్స్పో -2026' నిర్వహించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ఐదు ప్రత్యేక సెషన్లు ప్రశ్నోత్తరాల సమయాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ విద్యా సంస్థల నిపుణులు పరిశ్రమల ప్రతినిధులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు. కెరీర్ మార్గాలు భవిష్యత్తులో ఎంచుకోవాల్సిన సరైన వృత్తి మార్గాలు, కోర్సుల ఎంపిక ఇంజనీరింగ్, మెడిసిన్, సైన్స్, టెక్నాలజీ, ఇతర అనుబంధ రంగాలలో కోర్సుల ప్రాధాన్యత, పోటీ పరీక్షలు వివిధ ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విధానం,అడ్మిషన్ల అవగాహన ప్రీమియర్ విద్యాసంస్థల్లో ప్రవేశ ప్రక్రియలపై మాట్లాడారు. ప్రతి సెషన్లో ఒక ప్రధాన వక్త, ఇద్దరు ప్యానెల్ సభ్యులు వాస్తవ పరిస్థితిపై స్పష్టత ఇచ్చారు.
ఈ సందర్భంగా ఐఐఐటీ డీన్ రమేష్ లోగనాథన్ మాట్లాడుతూ అభిరుచి, ప్రాథమిక అంశాల పట్ల ఉన్న అవగాహన ఆధారంగా కంప్యూటర్ సైన్స్ను ఎంచుకోవాలన్నారు. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం అత్యంత కీలకంగా ఉంటుందన్నారు.
ఈ సందర్భంగా గీతం యూనివర్సిటీ కోర్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ రామశాస్త్రి వేదుల మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక సూత్రాలు అభ్యసించాలన్నారు. కోర్ ఇంజనీరింగ్ విభాగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు.
ఈ సందర్భంగా నెక్స్ట్వేవ్ కో ఫౌండర్ సీఈఓ రాహుల్ అత్తులూరి మాట్లాడుతూ భవిష్యత్తులో కెరీర్ నైపుణ్యాలకే ప్రాధాన్యత ఇస్తాయన్నారు. నిరంతరం అభ్యసన తప్పనిసరి అన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ డాక్టర్ బీ బాల రాజు మాట్లాడుతూ ఎంబీబీఎస్ దీర్ఘకాలిక నిబద్ధతతో కూడుకున్నదన్నారు. విద్యార్థులు బాధ్యతలు, వైద్య రంగానికి మించి ఉండే విభిన్న అవకాశాలను ముందుగా అర్థం చేసుకోవాలన్నారు.
ఈ సందర్భంగా ఐసీఎఫ్ఏఐ డైరెక్టర్ సుధాకర్ రావు మాట్లాడుతూ ఇంజనీరింగ్, మెడిసిన్ కాకుండా ఇతర వృత్తిపరమైన అవకాశాలు వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. సరైన కెరీర్ను ఎంచుకోవడం, స్పష్టత, కమ్యూనికేషన్ స్కిల్స్పైనే విజయం ఆధారపడి ఉంటుందన్నారు.
ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ తెలంగాణ, ఏపీ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆశయాలకు, వాస్తవ ప్రపంచంలో ఉన్న అవకాశాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలగించేందుకే ఈ 'కెరీర్ క్లారిటీ కాన్క్లేవ్ ఎక్స్పో – 2026'ను రూపొందించామన్నారు. ప్రముఖ విద్యాసంస్థల నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ఇది సాధ్యమైందని తెలిపారు. విద్యార్థులు వాస్తవాలు, అనుభవజ్ఞుల సూచనల ఆధారంగా తమ కెరీర్పై స్పష్టతను పొందాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆత్మవిశ్వాసంతో సరైన దిశలో భవిష్యత్తుపై సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయం చేస్తున్నామన్నారు.
అవగాహనలో భాగంగా ఒకటో సెషన్లో కంప్యూటర్ సైన్స్, అనుబంధ కోర్సులపై సమగ్ర విశ్లేషణ అందించారు. దీనికి ఐఐఐటీ డీన్ రమేష్ లోగనాథన్ ప్రధాన వక్తగా వ్యవహరించారు. ప్యానెల్ సభ్యులుగా సీఎస్ఐఎస్ హెడ్, బిట్స్ పిలానీ (హైదరాబాద్) ప్రొఫెసర్ చిత్తరంజన్ హోతా, ఇన్ఫోసిస్ హెచ్ఆర్ బిజినెస్ మేనేజర్ సుస్మిత కాలే ఉన్నారు. రెండో సెషన్లో కోర్ ఇంజనీరింగ్ గ్రూపులపై సమగ్ర విశ్లేషణ అందించారు. ప్రధాన వక్తగా గీతం డీమ్డ్ యూనివర్సిటీ కోర్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ రామశాస్త్రి వేదుల వ్యవహరించారు. ప్యానెల్ సభ్యులుగా మారుత్ డ్రోన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ, కో-ఫౌండర్ ప్రేమ్ కుమార్ విస్లావత్, ఐఐఎం అహ్మదాబాద్ బోర్డ్ మెంబర్ ఇండిపెండెంట్ డైరెక్టర్ వెంకటేష్ పల్లభట్ల ఉన్నారు. మూడో సెషన్లో ఇంజనీరింగ్లో అభివృద్ధి చెందుతున్న సరికొత్త కోర్సులపై సమగ్ర విశ్లేషణ అందించారు. ప్రధాన వక్తగా నెక్స్ట్వేవ్ కో-ఫౌండర్ సీఈఓ రాహుల్ అత్తులూరి వ్యవహరించారు. ప్యానెల్ సభ్యులుగా వీఐటీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ నటరాజన్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సీవీ టోమీ ఉన్నారు. నాలుగో సెషన్లో ఎంబీబీఎస్, దానికి మించిన అవకాశాలపై సమగ్ర విశ్లేషణ అందించారు. ప్రధాన వక్తగా యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బీ బాల రాజు వ్యవహరించారు. ప్యానెల్ సభ్యులుగా డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ అసోసియేట్ ప్రొఫెసర్ (మార్కెటింగ్), కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డాక్టర్ బండి విశ్వనాథ్, హెచ్ఆర్ బయోలాజికల్ లిమిటెడ్ జీఎం జొన్నలగడ్డ సురేష్ ఉన్నారు. ఐదో సెషన్లో ఇంజనీరింగ్, మెడికల్ కాకుండా ఇతర కెరీర్ అవకాశాలపై మాట్లాడారు. ప్రధాన వక్తగా ఐసీఎఫ్ఏఐ డైరెక్టర్ ఆఫ్ బ్రాండింగ్ సుధాకర్ రావు వ్యవహరించారు.

# వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి బీజేపీ కే సాధ్యం

- » కాంగ్రెస్ కథలు అందరికి తెలుసు
- » బిఆర్ఎస్ బ్రోకర్ ముచ్చట్లు ప్రజలు చుచారు
- » అవకాశం ఇవ్వండి అన్నింట్లో ప్రగతి సాధిద్దాం
- » జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్. కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**భారతీయ వెలుగు: వికారాబాద్, బ్యూరో, ఫిబ్రవరి:1,**
వికారాబాద్ జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి మద్దతుగా నిలపడాలని అపార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్.కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవి లు కోరారు. ఆదివారం విలేకరుల తో మాట్లాడుతూ... మోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని, మున్సిపల్ వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులు విధిగా చేపట్టాలని సూచించారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూర్ మున్సిపల్ పట్టణాలు సంపూర్ణంగా అభివృద్ధి, ప్రజా రక్షణ బీజేపీతోనే సాధ్యం అని ఓటర్లకు వివరించాలని పిలుపునిచ్చారు. జిల్లా లోనీ అన్ని మున్సిపాలిటీల ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ వార్డు అభ్యర్థులు, వారి అనుచరులతో కూడిన ముఖ్య సమావేశం పార్టీ హైకామాండ్ ఆదేశంతో త్వరలోనే నిర్వహించ నున్నట్లు వారు తెలిపారు. నరేంద్ర మోదీ పాలనలో దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పేదలకు సంక్షేమ పథకాలు మహిళా, యువత, రైతుల అభ్యున్నతి, పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి వంటి అంశాలను విస్తృతంగా వివరించ తలపెట్టినట్లు తెలిపారు. ప్రతి వార్డులో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి కార్యకర్తలు ప్రజలతో నేరుగా అనుసంధానం పెంచుకుని ఒక్కొక్క ఓటర్ని భారతీయ జనతా పార్టీ వైపు మలిచేలా కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మున్సిపాలిటీ లలో భారతీయ జనతా పార్టీ ఖాతా తెరవడమే కాకుండా, చైర్మన్ అభ్యర్థికి కావలసిన ఘనమైన మెజార్టీతో గెలిపించడమే మన లక్ష్యం అని పిలుపునిచ్చారు. పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఇంటికీ బీజేపీ అభివృద్ధి సందేశం తీసుకెళ్లాలని
మున్సిపాలిటీ అభివృద్ధి, రక్షణ బీజేపీ తోనే సాధ్యమని ప్రజలకు చాటి చెప్పాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సమావేశం మొత్తం ఎన్నికల వ్యూహాలు, వార్డు స్థాయి సమన్వయం, కార్యకర్తల పాత్ర, ప్రజలతో అనుసంధానం అన్న అంశాలపై ఫలప్రదంగా సాగించేందుకు నిర్ణయం తీసుకోనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రములో సీనియర్ నాయకులు ప్యాట శంకర్, రాజు, శివరాజ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానం



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 01:**
జి.వి.ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నారాయణగూడ లోని జివిఆర్ కరాటే అకాడమీ లో జరిగిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తీనులైన విద్యార్థులకు బుర్హాన్ అలీ అడిషనల్ డీసీపీ పిటిసి అంబర్పేట్ గారి చేతుల మీదుగా బెల్టులు సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో బుర్హాన్ అలీ గారు మాట్లాడుతూ కరాటె విద్య వయసుతో నిమిత్తం లేదని అన్ని వయసుల వారికి వర్తిస్తుందని, విద్యార్థులకు యువతి,యువకులకు ఎంతో అవసరమని తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని యువత శక్తివంతులైన అప్పుడు దేశం ప్రతిష్ట పెరుగుతుందని చెప్పారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ విశ్వాసం తోపాటు మనోధైర్యం , మరియు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని విద్యార్థులే రేపటి పౌరులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి మరియు బ్లాక్ బెల్ట్ లు నర్సింగ్ రావు, కరీం,అమృత రెడ్డి , అనగా మహేందర్ , షైనీ, ద్వైత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# పనిచేసే వారికి పట్టం.. మారకుంటే నమస్కారం.. కుప్పం నుంచి చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్!

- » కుప్పంలో కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం
- » నిజంగా కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని భరోసా
- » పనితీరు బాగోకపోతే నిర్మొహమాటంగా పక్కన పెడతానని హెచ్చరిక
- » కుప్పం మోడల్నే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- » ఒకే సీజన్లో కుప్పానికి హంద్రీ-నీవా జలాలు తెచ్చామని వెల్లడి
- » రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపించామని వ్యాఖ్య




**భారతీయ వెలుగు కుప్పం ప్రతినిధి**
ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కుప్పంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుప్పంలో ఆదివారం నాడు నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను వెతుక్కుని వచ్చి గౌరవిస్తానని భరోసా ఇస్తూనే, పనితీరు మార్చుకోని నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు. ఇదే సమావేశంలో, నాడు నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి ఉన్నత పదవులు వాటంతటవే వస్తాయని అన్నారు. "ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టకున్నా పార్టీ జెండా మోసిన షణ్ముఖ రెడ్డికి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడమే ఇందుకు నిదర్శనం. నిన్నటి వరకు సామాన్య కార్యకర్తగా ఉన్న ఆయన, పార్లమెంట్ అధ్యక్షుడయ్యారు. ఇదే తెలుగుదేశం పార్టీలో ఉండే గుర్తింపు" అని పేర్కొన్నారు. తన కష్టాన్ని గుర్తించినందుకు షణ్ముఖ రెడ్డి భావోద్వేగానికి గురై అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఎన్ని సంక్షోభాలు ఎదురైనా టీడీపీ నిలదొక్కుకోగలిగిందని, అందుకే ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనంతటి మెజారిటీని కూటమికి కట్టబెట్టారని చంద్రబాబు అన్నారు. వైసీపీ కనీసం ప్రతిపక్ష హోదాకు దరిదాపుల్లోకి కూడా రాలేకపోయిందని, ప్రజలతో మమేకమైతేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. "నా రాజకీయ జీవితం 2028 నాటికి 50 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రజల భవిష్యత్, వారి సంక్షేమం కోసమే నా ప్రతి ఆలోచన ఉంటుంది" అని తెలిపారు.
కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, ఒకే సీజన్లో హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, లేదంటే ఈ ప్రాంతం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనేదని గుర్తుచేశారు. "రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. దేశంలోనే ఉద్యాన ఉత్పత్తుల్లో రాయలసీమ అగ్రస్థానంలో ఉంది. దీనిని మరింత అభివృద్ధి చేస్తాం" అని హామీ ఇచ్చారు. అమరావతి వంటి నగరాలు దేశానికి అవసరమని ఆర్థిక సర్వే కూడా చెప్పిందని గుర్తుచేశారు.
తన పాలనా శైలిని వివరిస్తూ, "నేను నిర్మొహమాటంగా మాట్లాడతా, వాస్తవాలు చెబుతా. తప్పులు సరిచేసుకోమని సూచిస్తా. అప్పటికీ పనితీరు మార్చుకోకపోతే నమస్కారం పెట్టి పక్కన పెడతాను" అని గట్టిగా హెచ్చరించారు. ప్రతి వారం ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తున్నానని, కార్యకర్తలకు, తనకు మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా టెక్నాలజీని వినియోగిస్తున్నామని చెప్పారు. కూటమిలోని మిత్రపక్షాలతో కలిసి పనిచేయాలని, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కుప్పంలోని 150 చెరువులను నింపినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించాలని కోరారు.

# ఎల్లప్పుడూ సేవకుడు...గెలిస్తే నాయకుడు...

» బీజేపీ అభ్యర్థి సతీష్ (నరేష్) కుమార్ వైపే ఓటర్లు



**భారతీయ వెలుగు: వికారాబాద్ బ్యూరో, ఫిబ్రవరి:1,**
ఎల్లప్పుడూ ఎవ్వరికి కష్టమొచ్చిన సేవ చేసేందుకు...13 వార్డు బీజేపీ అభ్యర్థి సతీష్ కుమార్ (నరేష్ కుమార్)కు ఓటర్లు అపూర్వ స్పందనను కనబరుస్తున్నారు. పని చేసి నాయకుడికి ఓటు శంకర్పల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లోని బాగంగా ఆదివారం నాడు ప్రచారానికి వెళ్లిన బీజేపీ పార్టీ అభ్యర్థి ఆర్.సతీష్ కుమార్ (నరేష్ కుమార్)కు ప్రజలు ఓటర్ల నుంచి హపూర్వ స్పందన లభించింది. ఈ సదర్భంగా కె.విజయ్ మాట్లాడుతూ... గతం లో 16 వార్డు గా నరేష్ కుమార్ ఉన్నపుడు పిలువగానే పరిగెత్తుకొచ్చి సేవలు అందించాడు. ఆదే విధాంగా ఎదురుగా కనిపించె విద్యుత్ పోల్ అయన పేటించిందని చూపించారు. నిజాయతీగా సేవ చేసే నరేష్ ని గెలిపించుకుంటాము అన్నారు. అనంతరం చర్చ్ వైపు జరిగిన ప్రచారంలో కూడా నరేష్ వార్డుకు చేసిన సేవలను ప్రజలు గురుతుచేస్తూ ఓటు వేస్తాము అని తెలియజేశారు. ఈ సంగర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రదాని మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జై రాంరెడ్డి, ఆంజనేయులు, రవీందర్, కార్తీక్, శ్రవణ్, శృతి, దత్తు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి నూతన ఆదాయపు పన్ను చట్టం:

- » నిర్మలా సీతారామన్
- » ఆదాయపు పన్ను చట్టంలో మార్పులు చేసినట్లు వెల్లడి
- » విదేశీ యాత్రలు, విద్య, వైద్యంపై పన్ను, టీడీఎస్ తగ్గిస్తున్నట్లు తెలిపిన ఆర్థిక మంత్రి
- » విదేశీ ఆస్తుల వివరాలు వెల్లడించడం తప్పనిసరి అన్న నిర్మలా సీతారామన్




**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
రానున్న ఏప్రిల్ 1వ తేదీ నుంచి నూతన ఆదాయ పన్ను చట్టం అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆమె లోక్సభలో ప్రసంగిస్తూ, సామాన్యులు కూడా ఫైల్ చేసేలా ఆదాయపు పన్ను చట్టంలో మార్పులు చేసినట్లు చెప్పారు. సరళతరం చేసిన ఫారాలు త్వరలో అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు.
సవరించిన పన్ను రిటర్నుల దాఖలు గడువును పెంచుతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31తో గడువు ముగిసిందని, దీనిని మార్చి 31 వరకు పొడిగిస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. విదేశీ యాత్రలపై పన్ను తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే విదేశీ విద్య, వైద్యంపై టీడీఎస్ 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించనున్నట్లు తెలిపారు.
మానవ వనరుల సరఫరా సంస్థలపై కూడా టీడీఎస్ తగ్గించనున్నట్లు తెలిపారు. ఈ ఏజెన్సీలపై 1 లేదా 2 శాతం టీడీఎస్ వర్తిస్తుందని అన్నారు. రహదారి ప్రమాదాల పరిహారం వడ్డీపై పన్నును తొలగిస్తున్నామని అన్నారు. చిన్న మొత్తంలో పన్ను చెల్లింపులు జరిపే వారికి కూడా ప్రత్యేక పథకం తీసుకు వస్తున్నట్లు తెలిపారు.
ఇక నుంచి విదేశీ ఆస్తుల వివరాలు వెల్లడించడం తప్పనిసరి అని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం సందర్భంగా స్పష్టం చేశారు. అదే సమయంలో కంపెనీల బైబ్యాక్ విధానాలకు కేంద్ర ఆర్థిక మంత్రి షాకిచ్చారు. కార్పొరేట్ బైబ్యాక్ కొనుగోళ్లపై 2 శాతం పన్ను విధించనున్నట్లు తెలిపారు. నాన్-కార్పొరేట్ బైబ్యాక్ కొనుగోళ్లపై 30 శాతం పన్ను విధిస్తున్నట్లు తెలిపారు.
పన్ను వివాదాల్లో క్రిమినల్ చర్యల తీవ్రతను తగ్గిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇలాంటి వివాదాల్లో జైలు శిక్షను రెండేళ్లకు తగ్గిస్తున్నట్లు ప్రకటించిన ఆర్థిక మంత్రి, జరిమానా చెల్లిస్తే కనుక ఆ జైలు శిక్ష నుంచి కూడా మినహాయింపు ఉండనుందని ప్రకటించారు.

# 15న ఎన్టీఆర్ స్టేడియంలో మహా శివరాత్రి జాగరణ వేడుకలు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో,**
మహాశివ రాత్రి జప, అభిషేక జాగరణ వేడుకలను ఫిబ్రవరి15న ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వ హిస్తున్నట్లు శ్రీ చాముండేశ్వరి అనుగ్రహ పీఠాధిపతులు పరమ పూజ్య బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో భాగంగా ఈ సందర్భంగా జరిగే దివ్య సాలగ్రామాలకు, శివలింగాలకు అభిషేకం జపధ్యాన కార్యక్రమాల్లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని పూజలు చేస్తారని స్వామీజీ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం చాముండేశ్వరి అనుగ్రహ పీఠం నిర్వహిస్తున్న జప జాగారాలకి, అభిషేక మహోత్సవాలకు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో సంప్రదాయ దుస్తులతో పాల్గొనాలని కోరారు . దేశంలోని అన్ని రాష్ట్రాల గోసంతతిని, పూజ దర్శనార్థం ప్రత్యేకమైన పూజ, గోవులను తిలకించే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వేలాది సాలగ్రామాలకు అఖండ నది తీర్థాలతో అభిషేకాలు నిర్వహించే అద్భుతమైన కార్యక్రమంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. భాగ్యనగర భక్తులు, ముఖ్యంగా యువత భక్తిశ్రద్ధలతో సనాతన ధర్మ పరిరక్షణకు మహాశివరాత్రి మహా జాగరణ వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం ఫిబ్రవరి 2, 2026

# ఘనంగా పాపారాయుడు నగర్ శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు...

» ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి పాపారాయుడు నగర్ లోని శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవ పూజ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, ధార్మిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వడ్డేపల్లి అన్నారు. యువత ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, సత్సంకల్పం అలవడుతుందని తెలిపారు. సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాజేశ్వరరావు పేర్కొన్నారు.
ఈ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కారణంగానే పలువురు చేరికలు... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పట్ల ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీకి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మోటేపల్లి రంగమ్మోహన ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో సుమారు 200 మంది కార్యకర్తలు బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తే పదవులు వాటి అంతటవే వస్తాయి అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుంటే కాంగ్రెస్ లోకి జరుగుతున్న ఈ వలసలు శుభ పరిణామం అన్నారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. అంతకుముందు రంగమోహన్ ఆధ్వర్యంలో కూకట్పల్లి ప్రభుత్వ కళాశాల నుంచి కెపిహెచ్బి బస్టాండ్ వరకు పార్టీ కార్యకర్తలతో పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దారి పొడవునా బాణాసంచా కాల్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ బండి రమేష్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష్య పూరిత రాజకీయాలతో భగ్గుమన తెలంగాణ సమాజం

- బైక్ ర్యాలీతో దద్దరిల్లిన గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ.
- ప్రజల తిరుగుబాటు మొదలు.
- రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ.

గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు భారీ ఎత్తున్న బైక్ ర్యాలీ కార్యక్రమాము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ 20 వార్డుల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని బారి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు.ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్న రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా ఈరోజు యావత్తు తెలంగాణ సమాజం భగ్గుమన్నదని అన్నారు.కేసీఆర్ ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని ఈరోజు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వనికి అర్థం కావాలని అన్నారు.పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సహించేది లేదని అన్నారు. చట్టం మీద గౌరవం ఉంది కాబట్టి కేసీఆర్ గారు ఈరోజు విచారణకు హాజరయ్యారాని అన్నారు. కేసీఆర్ గారి జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి ప్రజలే సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ దరిద్రపు కాంగ్రెస్ గద్దెనెక్కి రెండేండ్లు గడిచాయని ఏ ఒక్క హామీని సరిగ్గా అమలు చేయలేదని అన్నారు.ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ రెండేళ్లలో పూర్తిగా అమలు చేసిన పథకాలు ఏమిటి అని ప్రశ్నించారు.ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వంపై భారీగా పెరుగుతున్న ప్రజాగ్రహం. హామీల అమలుపై పూటకో మాట,అన్ని రంగాలని మోసం చేసిన మోసపు మీ మాటలు, తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న తీరును అన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# సమరానికి సై అంటున్న టీఆర్ఎస్ పోస్టర్ హల్చల్

» కెసిఆర్ సిట్ విచారణ వేళ వెలిసిన పోస్టర్లు
» పోస్టర్లలో ఆకట్టుకుంటున్న సమరానికి సై.
» అసలైన ఆట ఇక మొదలెడదామా కొటేషన్స్
» ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు చిర్రా రవీందర్ యాదవ్




**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి**
కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులపై దేనికైనా రెడీ అంటూ వెలిసిన బ్యానర్ లు కెసిఆర్, కేటీఆర్ పిడికిలెత్తి నినదిస్తున్నట్లుగా ఉన్న బ్యానర్లు హల్చల్ అవుతున్నాయి తెలంగాణ కోసం పోరాడినోళ్ళం ఎన్నో కేసులను ఎదుర్కొనోళ్ళం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినోళ్ళం దీనికి భయపడేది లేదంటూ సంకేతాలు వెలబడుతున్నాయి. ఈ సంకేతాలు దేనికి సంకేతం మళ్లీ ఉద్యమం రాబోతుందా అన్న చర్చ ఎక్కడ చూసినా దావలంగా వ్యాపిస్తుంది. ఇప్పటికే జర్నలిస్టులు, రాష్ట్ర ప్రభుత్వంపై గుసుగా ఉన్నారు, మరోవైపు బీసీ సంఘాలు బీసీ పార్టీలు తెలంగాణలో అధికారం బీసీలదే అంటూ ఆయా వేదికలపై ప్రకటనలు చేయడం ఆయా జిల్లాలలో బీసీలను ఐక్యత చేసే పనిలో ముమ్మరంగా కొనసాగుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయని ప్రజలు మండిపడుతున్నారు ఇవన్నీ చూస్తూ ఉంటే ప్రభుత్వం లో అలజడి మొదలయ్యిందా..? అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు రోజురోజుకు పెచ్చు మీరి పోతుంది ఇవన్నీటిని తట్టుకొని రేవంత్ రెడ్డి సర్కార్ గట్టి ఎక్కుతుందా అనే భయాందోళనలో కాంగ్రెస్ కార్యకర్తలలో నాయకులలో సవాలక్ష ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**తెలంగాణను ఆగం చేస్తుంటే చూస్తూ ఊరుకుంటామా..**

బహిరంగంగానే పోస్టర్లను విడుదల చేయడం పట్ల అనుమానాలు వ్యక్తిస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఏం జరగబోతుంది అంటూ మేధావులు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.
కేసులకు బయప్పుడతామా..సమరానికి సై.. అంటూ పోస్టర్లలో వెల్లడి శేరిలింగంపల్లి నియోజకవర్గం యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ పేరుతో వెలిసిన పోస్టర్లు అక్రమ కేసులకు బెదరం అవినీతి పై పోరాటం ఆపం అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటాం తెలంగాణ సాధించిన వాళ్ళ దేనికైనా రెడీ అంటూ కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేసేలా ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ పై పోరాటం ఆగదని సందేశం ఇస్తున్నట్లుగా స్పష్టం అవుతుంది.

# అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశవాహుళ చేరికలు

» అభివృద్ధికి సహకరిస్తా స్పీఖర్ గడ్డం ప్రసాద్ కుమార్





**భారతీయ వెలుగు: వికారాబాద్ బ్యూరో, ఫిబ్రవరి:1,**
అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలో ఆశవాహులు చేరికలు కొనసాగుతున్నాయి. వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వికారాబాద్ మండలం గొట్టిమొక్కుల గ్రామ సర్పంచ్ శ్రీమతి సంగీత లింగం అయిదుగురు వార్డు సభ్యులు, ఆదివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి. పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, జాఫర్, ఈసందర్భంగా గొట్టిమొక్కుల సర్పంచ్ శ్రీమతి సంగీత లింగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో తాము భాగస్వామ్యం కావాలని, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గొట్టిమొక్కుల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 21 వ వార్డు రామయ్య గూడ ఇందిరమ్మ కాలనీ యువకులు, స్థానిక నాయకులు శ్రీకాంత్ నాయకత్వంలో గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసిన యువకులు వికారాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అందుకే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థికి మద్దతుగా తామంతా బిఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరామని తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, సత్యం సేట్, నరోత్తమ్ రెడ్డి, చాపల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్బీ కాలనీ ప్రాంతంలో విచ్చలవిడిగా స్పా సెంటర్లు...

» యువకులను టార్గెట్ చేస్తూ అసాంఘిక కార్యకలాపాలు...
» మసాజ్ ముసుగులో గలిజు దందా కార్యకలాపాలపై ఆరోపణలు...



**భారతీయ తెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలో నీ కేపీహెచ్బీ కాలనీ ప్రాంతంలో స్పా మసాజ్ సెంటర్ల విచ్చలవిడిగా వేలుస్తున్నాయి. అనుమతులు, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న కొన్ని స్పా సెంటర్లలో మసాజ్ పేరుతో అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.
యువతను లక్ష్యంగా చేసుకుని ఆకర్షణీయమైన ప్రకటనలు, ఆఫర్లు ఇస్తూ ఈ సెంటర్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని తెలుస్తోంది. ధనార్జనే లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు యువత బలహీనతలను ఆసరాగా చేసుకుని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.
**పోలీసు పర్యవేక్షణపై ప్రశ్నలు**
కూకట్పల్లి నియోజకవర్గంలోనే వందల సంఖ్యలో స్పా సెంటర్లు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా కేపీహెచ్బీ కాలనీలోని ప్రధాన రహదారులు, కొన్ని అపార్ట్మెంట్లలో ఈ సెంటర్లు కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు అప్పుడప్పుడు తనిఖీలు చేసి ఒకటి రెండు కేసులు నమోదు చేసినప్పటికీ, కొద్ది రోజులకే మళ్లీ కార్యకలాపాలు ప్రారంభమవుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
ఈ పరిస్థితి పోలీసు పర్యవేక్షణపై అనేక సందేహాలకు తావిస్తోంది. పెద్ద మొత్తంలో డబ్బులు చూపించి బయట ప్రాంతాల నుంచి యువతులను తీసుకువస్తున్నారన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. దీంతో ఈ సెంటర్లకు వెళ్లే యువత చెడు అలవాట్లకు లోనవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యక్తులు పోలీసు ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని చెప్పుకుంటూ, ఆయా సెంటర్లకు అండగా నిలుస్తూ నెలవారీగా వసూళ్లు చేస్తున్నట్లు స్థానిక వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ అంశంపై స్పష్టమైన విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.
యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పాత్ర ఏదనీ
నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్పా సెంటర్లను నియంత్రించాల్సిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కార్యకలాపాలు కనిపించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్నేళ్లుగా సమస్య తీవ్రత పెరుగుతున్నా, ప్రత్యేక దృష్టి సారించిన చర్యలు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు.
**చర్యలు తీసుకోవాలని డిమాండ్**
స్పా సెంటర్ల పేరుతో సాగుతున్న అనుమానాస్పద కార్యకలాపాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని, అక్రమంగా నడుస్తున్న సెంటర్లను మూసివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# పార్కు స్థలాన్ని కాపాడి ప్రజల కోసం అభివృద్ధి చేయాలని ఆంజనేయ నగర్ వాసుల నిరాహార దీక్ష...

» సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మూసాపేట్ ఆంజనేయ నగర్ రోడ్ నెంబర్ 9 లో ఉన్న పార్కు స్థలాన్ని కాపాడుతూ కాలనీ ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేయాలని కోరుతూ ఆంజనేయ నగర్ సభ్యులు మహేందర్ లోకేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు.
స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని, దీక్ష చేస్తున్న ఆంజనేయ నగర్ కాలనీ వాసులకు సంఘీభావం తెలుపుతూ స్వయంగా దీక్షలో కూర్చున్నారు. అనంతరం సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి పార్కు స్థల ప్రాధాన్యతను కాలనీ ప్రజల అవసరాలను వివరించి సమస్యను పరిష్కరించే దిశగా గట్టి ప్రయత్నం చేశారు. స్పందించిన అధికారులు పార్కు అభివృద్ధి పనులు త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. అధికారుల హామీ నేపథ్యంలో దీక్ష చేపట్టిన మహేందర్, లోకేష్ తో పాటు ఇతర కాలనీ సభ్యులు పరస్పర చర్చల అనంతరం రాజేశ్వరరావు మహేందర్ లోకేష్ కు కొబ్బరి నీళ్లను అందించి నిరాహార దీక్షను విరమింపచేశారు. ప్రజల కోసం పార్కు అభివృద్ధి జరిగే వరకు తమ మద్దతు కొనసాగుతుందని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, మూసాపేట్ మరియు బాలాజీ నగర్ డివిజన్ బిజెపి నాయకులు అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,డాకయ్య, మల్లేష్ గౌడ్, జీవన్, శేఖర్ గుప్తా, వినోద్ గౌడ్,ఇ.సాయి,పిట్ల మనోహర్,పండుగ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాకలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- రాజకీయంగా ఎదుర్కోలేకనే కక్ష పూరిత కేసులు
- గ్రామ శాఖ అధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని పుట్టపాక గ్రామం లో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలతో వేధింపులు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు నిర్వహించింది.పార్టీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని పుట్టపాక గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ శవయాత్ర ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బి. ఆర్. ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్, దీ=ా మండల యువజన విభాగం అధ్యక్షులు ఆడెపు సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు కొత్త యాదయ్య, కార్యదర్శి గంగాదేవి స్వామి,వార్డు సభ్యులు పిట్ట పెంటయ్య, గంగాదేవి విజయ లక్ష్మి స్వామి, అయితరాజు రాములు, దోటి లింగయ్య, ఈదుల శంకరయ్య, పద్మశాలి యువజన సంఘం మండల అధ్యక్షులు గజం శ్రవణ్, కార్మిక సంఘం అధ్యక్షులు వర్కాల వెంకటేష్, బండమిది శ్రీనివాస్, బోల్లెపల్లి వెంకటేష్ సోషల్ మీడియా అధ్యక్షులు ఆదిత్య బి. ఆర్. ఎస్ యువజన విభాగం నాయకులు వంగూరి లింగస్వామి, బొమ్మ కంటి అనిల్, రాఘవ రెడ్డి, పిల్లల మర్రి రవి,కానుగుల్ల గణేష్ సుక్క శంకర్,కొలను వెంకటేష్, జాల నర్సింహా, నోముల శేఖర్, నిజమోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం ఫిబ్రవరి 2, 2026

# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి సంతాపం తెలియజేసిన పిఆర్టియు రాష్ట్ర నేత ఆర్కే వెంకటేష్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**



పిఆర్టియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ : రాహుల్ కార్ వెంకటేష్ (ఆర్కే)
ఇటీవల నిజాంబాద్ జిల్లా కేంద్రంలో గంజాయి ముఠాను అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా పరిస్థితి విషమించడంతో నిమ్స్ హాస్పిటల్లోచనిపోయారు. సందర్భంలో ఆర్కె వెంకట్ మాట్లాడుతూ ఉద్యోగులకు భద్రత కరువైందని, వెంటనే ప్రభుత్వం గంజాయి ,హెరాయిన్ వంటి తదితర పదార్థ మత్తు పదార్థాలను విక్రయించి సొమ్ము చేసుకునే అత్యంత కరుడుగట్టిన స్మగ్లర్లను గుండాలను వెంటనే అరెస్టు చేసి పీడీయాక్టు పెట్టి, ఉక్కు పాదం మోపాలని, కఠిన శిక్షలు విధించి, ఇలాంటి ఆకృత్యాలు ప్రభుత్వ ఉద్యోగులపై పునరావృతం కాకుండా సామాన్య ప్రజలకు,ఉద్యోగులకు భద్రత కల్పించాలని, ఈ సందర్భంగా హైజినిక్ తెలంగాణను సృష్టించాలని,ఆరోగ్య తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని, ప్రజల ప్రాణమానాలను కాపాడాలని ఈ సందర్భంలో ఆర్కే వెంకటేష్ డిమాండ్ చేశారు. సౌమ్య వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని పిఆర్టియు తెలంగాణ పక్షాన తెలియజేసి ధైర్యంగా ఉండాలని హితవు పలికారు.సౌమ్య కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# భూక్య గౌతమి గవర్నమెంట్ స్కూల్ టీచర్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

- పి ఆర్ టి యు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి : రావుల కార్ వెంకటేష్ (ఆర్కే)

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**



తాను ఎప్పుడూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేశాను,సైనిక సంక్షేమ నిధిని తమ ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల యొక్క అభివృద్ధికి తోడ్పాటునందిస్తాను తప్ప నేను ఎల్లప్పుడు కావాలని ఏ తప్పు చేయలేదని భూక్య గౌతమి ఒక వీడియో సందేశంలో వ్యక్తం చేసిన సందర్భాన్ని పి ఆర్ టి యు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి : రావుల కార్ వెంకటేష్ (ఆర్కే) గుర్తు చేశారు. ప్రభుత్వం, ప్రభుత్వ ఉన్నతాధికారులు పునరాలోచించి, ఫేక్ న్యూస్ వల్ల బలైన భూక్య గౌతమి గవర్నమెంట్ స్కూల్ ఖమ్మం జిల్లా బాధిత ధ్యాయురాలపై మొదటి తప్పుగా భావించి కరుణ చూపాలని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని పిఆర్టియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ (ఆర్కె )వెంకటేష్ రేవంత్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కొన్ని అనాలోచిత విధానాల వల్ల, ప్రభుత్వ నియమ నిబంధనలు స్పష్టంగా తెలిసి తెలియని పరిస్థితులలో ఇట్లాంటి సంఘటనలు జరుగుతాయని ఇకముందు ఇలాంటి పరిస్థితులు రావని భూక్య గౌతమి మానసిక పరిస్థితి ప్రస్తుతం సస్పెండ్ అయి ఆందోళనలో ఉన్నానని, తన బాధను ఫోను ద్వారా తనకుకు తెలియజేశారని పెద్ద మనసున్న పెద్దన్న ముఖ్యమంత్రి రేవంతన్న తప్పకుండా ఆ ఉపాధ్యాయురాలు తిరిగి ఉపాధ్యాయురాలిని విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్కే వెంకట్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**



జి.వి.ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నారాయణగూడ లోని జివిఆర్ కరాటే అకాడమీ లో జరిగిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు బుర్హాన్ అలీ అడిషనల్ డీసీపీ పిటిసి అంబర్పేట్ చేతుల మీదుగా బెల్టులు సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో బుర్హాన్ అలీ గారు మాట్లాడుతూ కరాటె విద్య వయసుతో నిమిత్తం లేదని అన్ని వయసుల వారికి వర్తిస్తుందని, విద్యార్థులకు యువతి,యువకులకు ఎంతో అవసరమని తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని యువత శక్తివంతులైన అప్పుడు దేశం ప్రతిష్ట పెరుగుతుందని చెప్పారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ విశ్వాసం తోపాటు మనోధైర్యం , మరియు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని విద్యార్థులే రేపటి పౌరులు అని అన్నారు. ఈ కార్యక్రమం లో జీ.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి మరియు బ్లాక్ బెల్ట్ లు నర్సింగ్ రావు, కరీం,అమృత రెడ్డి , అనగా మహేందర్ , షైనీ, ద్వైత విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డు అభివృద్ధే మా లక్ష్యం : అంబటి లావణ్య-కిషన్ రాజ్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**



11వ వార్డు అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తామని 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంబటి లావణ్య-కిషన్ రాజు అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రధాన లక్ష్యం 11వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమేనని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు వార్డులో నెలకొన్న సమస్యలను ప్రజలతో ప్రత్యక్షంగా చర్చించి, వాటికి శాశ్వత పరిష్కారాలు తీసుకురావడమే తమ ధ్యేయమన్నారు. తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అలాగే పేద వర్గాల సంక్షేమం, మహిళలు, యువత, వృద్ధుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం అందించే పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్లుగా పనిచేస్తామని, ప్రతి ఇంటి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో గెలుపొందితే 11వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని అంబటి లావణ్య -- కిషన్ రాజ్ అన్నారు.

# రహమత్ నగర్, జయశంకర్ కాలనీల సమస్యలపై తక్షణ చర్యలు

» ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
» మహమ్మద్ అయూబ్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కు ఘన సన్మానం

**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 1**





గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్లో గల రహమత్ నగర్, జయశంకర్ కాలనీల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మహమ్మద్ అయూబ్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. రహమత్ నగర్, జయశంకర్ కాలనీల ప్రజలు ఎన్నేళ్లుగా ఎదుర్కొంటున్న ముస్లిం కబ్రస్థాన్, హిందూ స్మశానవాటిక స్థలాల మంజూరు,అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,కరెంట్ స్తంభాల సమస్యలను తన దృష్టికి తీసుకురాగానే సంబంధిత మున్సిపల్, రెవెన్యూ,విద్యుత్ శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో ఒక్క నిరుపేద కూడా ఇల్లు లేకుండా ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.వీటిలో దాదాపు 3,000 ఇళ్ల నిర్మాణం పూర్తైందని, ఇంకా స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రాబోయే ఏప్రిల్ నెలలో రెండో విడతగా మరో 3,500 ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని,రాబోయే 2 నుంచి 3 నెలలలో అర్హులైన ప్రతి మైనారిటీ మహిళకు కుట్టు మిషన్ అందజేస్తామని తెలిపారు. ఇది మహిళలకు ఉపాధి కల్పించే దిశగా కీలకమైన అడుగుగా పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు సిట్ నోటీసులు జారీ అయిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు ధర్నాలు, దిష్టిబొమ్మ దహనాలు చేయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు.చట్టం ముందు అందరూ సమానమేనని,బీఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో నిరుపేదలకు ఇళ్లు ఇవ్వకపోగా వారి భూములు, జాగాలను కబ్జా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఒక్కటేనని,నిరుపేదలకు కూడు, గుడ్డ,నీడ అందించడమేనని తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని బలోపేతం చేయాలని ప్రజలను కోరారు.

# 13వ వార్డులో.. ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్వతంత్ర అభ్యర్థి ఆరోగ్యం

- 13వ వార్డులో.. వార్డు ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన అభ్యర్థి ఆరోగ్యం, నేతలు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**





ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల నేపథ్యాన్ని పురస్కరించుకొని, ఆదివారం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరోగ్యం 13వ వార్డు కాలనీ వాసులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. తన గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 13వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఆరోగ్యం మాట్లాడుతూ..13వ వార్డులో సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి స్పష్టం చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. అలాగే విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. 13వ వార్డును శుభ్రంగా, సురక్షితంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆరోగ్యం వార్డు ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు సింగపురం రవి, మాతాంగి కుమార్, విక్రమ్, కొంపెల్లి కుమార్, శశి కుమార్, రాజేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మదర్సా అరేబియా సిరాజుల్ ఉలూన్ పాఠశాల సందర్శన

- కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 1**





మదర్సా అరేబియా సిరాజుల్ ఉలూన్ పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మదర్సాను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, నిర్వాహకులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మదర్సా ప్రధాన సమస్యగా ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ అవసరాన్ని యాజమాన్యం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.5 లక్షల నిధులు మంజూరు చేయించి నిర్మాణానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ మైనారిటీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, మైనారిటీల విద్య, ఉపాధి, అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.అదేవిధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును మార్చుతూ మహాత్మా గాంధీ నినాదాలు, సిద్ధాంతాలను కాలరాయడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు."జీ రామ్ జీ" అనే చట్టాన్ని తీసుకువచ్చి ఉపాధి హామీ కూలీల ఉపాధి, జీవనాధారాలను దెబ్బతీయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా మదర్సా ప్రతినిధులు కూడా తీర్మానం చేసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్కు పంపించాలని,ఉపాధి హామీ కూలీలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్,మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ప్రకాష్,డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాశ్,కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురావు,నక్క కొమ్మురెల్లి యాదవ్, రాజకుమార్,మైనారిటీ నాయకులు రఫీ, వెంకన్నలతో పాటు కాలనీ వాసులు,మైనారిటీ సభ్యులు,కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2వ వార్డులో.. ఇంటింటి ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్ అభ్యర్థి హరినాథ్

- 2వ సమగ్ర అభివృద్ధియే లక్ష్యం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**






ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో.. 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గుర్రం హరినాథ్ గా మీ ముందుకు వచ్చానని తనను ఆదరించి గెలిపిస్తే.. 2వ వార్డు సమగ్ర అభివృద్ధియే వార్డు లక్ష్యంగా పనిచేసి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ నాయకులు, 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుర్రం హరినాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.
తాను ఎన్నికైన తర్వాత ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని చెప్పారు. మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపే నాయకత్వాన్ని ప్రజలు చూడబోతున్నారని హరినాథ్ పేర్కొన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించాలని, సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని 2వ వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం సోమయ్య, గుర్రం వెంకటేష్, గుర్రం చిరంజీవి, గుర్రం ఎల్లయ్య, రాకేష్, అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కడిపికొండలో.. కెసిఆర్ కు సిట్ నోటీస్ ఇవ్వడం పట్ల నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**



వర్ధన్నపేట నియోజకవర్గంలోని 44 వ 45 వ డివిజన్ లో కడిపికోండచౌరస్తాలో, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కి సిట్ నోటీసులు జారీ చేసిన చర్యను నిరసిస్తూ.. ఆదివారం కడిపికొండ లో డివిజన్ల బి ఆర్ ఎస్ కార్యకర్తలు నిరసన కార్యక్రమం ధర్నా కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ పై కక్షపూరితంగా, రాజకీయ దురుద్దేశంతో సిట్ నోటీసులు ఇవ్వడం తప్పుడు చర్య అని, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి హన్మకొండ జిల్లా సీనియర్ నాయకులు బస్కే రాజేందర్, కుంభంపాటి శాంతి కుమార్, వల్లెపు వంశి రెడ్డి, దామరుప్పుల కోటేశ్వర్, బుర్ర యాదగిరి గౌడ్, సాదినేని కిషోర్, కొరివి సాయిప్రసాద్, గొట్ట రాకేష్, దాడబోయిన శ్రీనివాస్ యాదవ్, గర్నెపెల్లి రజనీకాంత్, ఉచిత వెంకటేష్, కాశ బోయిన శ్రీనివాస్, కంకణాల సంపత్ రెడ్డి, దామరప్ప శంకర్, బాబు నర్సింగరావు, పంగ సతీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం ఫిబ్రవరి 2, 2026

# బీసీలను "ఇతరులు"గా ముద్ర వేయాలనే రాజకీయ కుట్ర

» సామాజిక న్యాయం జరిగే వరకూ ఉద్యమం
» బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**

సామాజిక న్యాయం కోసం, సమాన అవకాశాల కోసం, సమాన వాటా కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి అన్నారు. బీసీలను "ఇతరులు (అదర్స్)"గా ముద్ర వేసే రాజకీయ కుట్రకు కేంద్ర ప్రభుత్వం తెరలేపిందని, ఇది సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే చర్యగా బీసీ సంఘాలు, కుల సంఘాలు, పలువురు మేధావులు తీవ్రంగా ఖండించారు. బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది..ఈ సమావేశంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం వెంటనే జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చేంతవరకూ ఈ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. బీసీలను రాజకీయ,



ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ రంగాల్లో అణిచివేసేలా రూపొందుతున్న ఈ కుట్రను బీసీ సమాజం ఏ మాత్రం సహించదని హెచ్చరించారు.
భారత్‌లో తొలిసారిగా బ్రిటిష్ పాలనలో 1931లో కులగణన జరిగిందని, అప్పట్లో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారనే లెక్కలు సేకరించారని ఆయన గుర్తు చేశారు. అయితే ఆ లెక్కల్లో ప్రస్తుత పాకిస్తాన్, బంగ్లాదేశ్ ప్రాంతాల జనాభా కూడా కలిసే ఉండటంతో, నేటి భారతదేశానికి అవి కాలం చెల్లినవని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ప్రభుత్వమూ కులాల వారీగా జనాభాను లెక్కించలేదని, 1941 తర్వాత కులగణనను పూర్తిగా ఆపేశారని విమర్శించారు.
చాలా రాష్ట్రాల్లో బీసీ కులాలపై అధికారిక డేటా అసలే లేదని, జంతువుల లెక్కలు ఉన్నా... బీసీల లెక్కలు లేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం జనగణన--2027కు సంబంధించి జారీ చేసిన ఇంటి లెక్కింపు నోటిఫికేషన్‌లో ఓబీసీ కాలమ్ లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. ఇంటి నిర్మాణం ఏ పదార్థంతో ఉందో, ఎన్ని గదులు ఉన్నాయో, టీవీ, మొబైల్, ఇంటర్నెట్ ఉన్నాయో వంటి సూక్ష్మ విషయాల వరకూ ప్రభుత్వం ప్రశ్నిస్తోందని, కానీ దేశంలో అతిపెద్ద వర్గమైన బీసీలపై మాత్రం స్పష్టమైన కుల ప్రశ్నలను తప్పించుకుంటోందని ఆరోపించారు.
ఇది బీసీలను "ఇతరులు"గా ముద్ర వేసే కుట్రే కాకుండా, సామాజిక న్యాయంపై ప్రత్యక్ష దాడి అని పేర్కొన్నారు.
కులగణన లేకపోవడం వల్ల బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు శాస్త్రీయంగా అమలు కావడం లేదని ఆయన తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం, జ్యోతిరావు ఫులే గారి సామాజిక సంస్కరణలే తెలంగాణ బీసీ సమాజానికి మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని, అవే సమానత్వం కోసం పోరాడే శక్తిని అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు గుడా ఐలయ్య గౌడ్, రవిశంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్

» జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**

ఉప్పల్ ( ప్రింట్ & ఎలక్ట్రానిక్ ) మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడు గా వడ్డేపల్లి కిషోర్ ఎన్నికయ్యారు.ఉప్పల్ లో సీనియర్ జర్నలిస్టులు కడారి బాలేశం , చంద్రమౌళి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్ , ప్రధాన కార్యదర్శి లుగా ఆనంద నర్సింహారెడ్డి , పెంబళ్ల కుమార్, క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా కొలనుపాక చంద్రమౌళి , సలహాదారులుగా కడారి బాలేశం , మాటూరి శ్రీనివాస్ , మచ్చ శ్రీహరి , కంచు శ్రీనివాస్ , డి సురేష్ , పారెల్లి సాగర్, ప్రెస్ క్లబ్ అధికార ప్రతినిధిగా ధూపాటి సురేష్, గౌరవాధ్యక్షులుగా ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గా పయ్యావుల సంతోష్ , డిప్యూటి జనరల్ సెక్రటరీగా సీసా నాగరాజు , ఉపాధ్యక్షులుగా బోడ ప్రవీణ్ , కందుకూరి ప్రశాంత్ , గోరుకంటి నరేందర్ , దొంతు స్టాలిన్ , కోశాధికారులు గా ఆర్ . యాదగిరి , సారా





వెంకటేష్ గౌడ్ , ఆర్గనైజింగ్ కార్యదర్శి లుగా పి.తిరుమల్ రెడ్డి , కొయ్యేడి కరుణాకర్ , ఇడపాక సురేష్ , దొడ్డి శోభన్ , శ్రవణ్ ,డి. మౌలాలి, జాయింట్ సెక్రటరీ లుగా దత్రపు దేవా, బల్ల సూర్యం , ప్రవీణ్ , కె. జీవన్ గౌడ్ సాంస్కృతిక కార్యదర్శి లుగా పబ్బు కిరణ్, ఉపేందర్ , షేక్ పాషా, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బి.వి.రాజు, విష్ణు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ వెంకట్ రెడ్డి, సోనిశ్రీ , ప్రసాద్, చంద్రశేఖర్, అరుణ్, శ్రీకాంత్ , శ్రీధర్, సిద్దు, జి.వెంకటేష్ , సి.చరేష్ , డి.శివ, డి . యం.మౌలాలి తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గా వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ



ఉప్పల్ నియోజకవర్గంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే, యువ జర్నలిస్టులకు మార్గదర్శకత్వం అందిస్తూ మీడియా వృత్తికి గౌరవం తీసుకొచ్చేలా నూతన కమిటీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ నూతన కమిటీ ఏర్పాటుతో ఉప్పల్ మీడియా వర్గాల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, జర్నలిజం మరింత బలంగా ముందుకు సాగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

# 1వ వార్డు సమగ్ర అభివృద్ధియే లక్ష్యం

- 1వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**

ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో.. కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనను ఆదరించి గెలిపిస్తే.. 1వ వార్డు సమగ్ర అభివృద్ధియే వార్డు లక్ష్యంగా పనిచేస్తానని భారీ మెజారిటీతో గెలిపించాలని 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్ మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి



దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు.
ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.



తాను ఎన్నికైన తర్వాత ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని చెప్పారు. మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపే నాయకత్వాన్ని ప్రజలు చూడబోతున్నారని దయాకర్ పేర్కొన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించాలని, సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని 1వ వార్డు ప్రజలను కోరారు.

# మేడారం జాతరలో.. 22 చోట్ల భక్తులకు వైద్య సేవలు

## » హనుమకొండ డిఎంహెచ్ ఓ డాక్టర్ ఎ అప్పయ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రజా ప్రతినిధులు , జిల్లా కలెక్టర్ రాష్ట్ర అధికారుల ఆదేశాలకు అనుగుణంగా మేడారం వెళ్లే భక్తులతో పాటు హనుమకొండ జిల్లాలోని సమ్మక్క సారలమ్మ జాతరలలో మెత్తం 22 ప్రదేశాలలో భక్తులకు అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలందించడం జరిగిందని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఎ అప్పయ్య తెలియజేశారు. అడిషనల్ డీఎంహెచ్ఓ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లతోపాటుప్రోగ్రాం అధికారులు ఈ వైద్య శిబిరాలను పర్యవేక్షించగా వైద్యాధికారులు సిబ్బంది మూడు షిఫ్టులలో పనిచేసినట్లు తెలిపారు. ఈ శిబిరాలలో మొత్తం ( 13,242 ) మందికి వైద్య



సేవలు అందించినట్లు,(98) మందికి గాయాలకు చికిత్స అందించినట్లు ( 19 ) మందిని ప్రత్యేక వైద్య సేవ ల నిమిత్తం రెఫర్ చేసినట్లు (10) మందికి కుక్క కాటుకు సంబంధించిన చికిత్స అందించి వ్యాక్సిన్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు వెళ్లే దారిలోని బస్టాండ్, హయగ్రీవ చారి మైదానం లోని ప్రత్యేక తాత్కాలిక బస్టాండ్ రైల్వే స్టేషన్ , ఊరుగొండ,గూడపాడు ఆత్మకూర్ కటాక్షపూర్అగ్రం పహాడ్ లతో పాటు జిల్లాలో జరిగిన మినీ జాతరలలో ప్రత్యేకమైన వైద్య శిబిరం ఏర్పాటు





చేయడంతో పాటు అత్యవసర సేవల కోసం 108 వాహనాలు అలాగే జాగ్రత్తలు వివరించడంతో పాటు వివిధ ఆరోగ్య కార్యక్రమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్టు అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్మోహన్రావు తెలియజేశారు. తెలిపారు. అలాగే మేడారం ప్రధాన రహదారిలో ఉన్న ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24/7 సేవలు అందించడం జరిగింది. అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ డి మదన్మోహన్రావు , డి ఐ ఓ డాక్టర్ మహేందర్ డాక్టర్ హిమబిందు ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ ప్రభుదాస్ డాక్టర్ రుబీనా, డాక్టర్ నవీన్ డెమో అశోక్ రెడ్డి ఈ కేంద్రాలను పర్యవేక్షించారన్నారు.

# 3వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా..

- 3వ వార్డు సమగ్ర అభివృద్ధియే లక్ష్యం



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**

ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో.. 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గుర్రం హైమ-రమేష్ మేస్త్రి గా మీ ముందుకు వచ్చానని తనను ఆదరించి గెలిపిస్తే.. 3వ వార్డు సమగ్ర అభివృద్ధియే వార్డు లక్ష్యంగా పనిచేసి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ నాయకులు, 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుర్రం హైమా-రమేష్ మేస్త్రి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.
తాను ఎన్నికైన తర్వాత ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని చెప్పారు. మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపే నాయకత్వాన్ని ప్రజలు చూడబోతున్నారని గుర్రం హైమ- రమేష్ మేస్త్రి పేర్కొన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించాలని, సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని 3వ వార్డు ప్రజలను కోరారు.

# 11వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతాం

- 11వ వార్డు సమగ్ర అభివృద్ధియే లక్ష్యం
- 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నీల రాజమ్మ-గట్టయ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**

ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో.. కౌన్సిలర్ అభ్యర్థిగా నా సతీమణి నీల రాజమ్మ-గట్టయ్య పోటీ చేస్తోందని, తమను ఆదరించి గెలిపిస్తే.. 11వ వార్డు సమగ్ర అభివృద్ధియే వార్డు లక్ష్యంగా పనిచేసి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని 11 వ వార్డు కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థి నీలా రాజమ్మ- గట్టయ్య వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి





దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.
తాను ఎన్నికైన తర్వాత ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని ఆమె తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపే నాయకత్వాన్ని ప్రజలు చూడబోతున్నారని పేర్కొన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించాలని, సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని 11వ వార్డు ప్రజలను కోరారు.

# 16వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా..

» 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ అరుణ్ లాల్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1**



ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో.. కౌన్సిలర్ అభ్యర్థిగా మీ గుగులోత్ అరుణ్ లాల్ గా మీ ముందుకు వచ్చానని, ఆదరించి గెలిపిస్తే 16 వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అరుణ్ లాల్ అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. 16వ వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపాలనే సంకల్పంతో మీ ముందుకు వచ్చాను. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ప్రజలతో నిత్యం సంప్రదింపులు కొనసాగిస్తూ, వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు భరోసా కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. నిజాయితీ, పారదర్శకతతో ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, 16వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజల ఆశీర్వాదం, మద్దతు అవసరమని గుగులోత్ అరుణ్ లాల్ కోరారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో తను ఆదరించి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా 16వ వార్డు ప్రజలను స్వతంత్ర అభ్యర్థి గుగులోత్ అరుణ్ లాల్ కోరారు.

# దర్శి మున్సిపల్ కమిషనర్ ఇంట్లో ఎసిబి సోదాలు

**భారతీయ వెలుగు ఒంగోలు,జనవరి31**

ప్రకాశం జిల్లా దర్శి మున్సిపల్ కమిషనర్ యాదల మహేశ్వర రావు ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఏసీబీ సోదాలు చేపట్టింది. దర్శి, నరసరావుపేటలోని మహేశ్వర రావు ఇళ్లలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అలాగే ఆయన బంధువులు, స్నేహితుల నివాసాల్లోనూ సోదాలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టుకున్నారని మున్సిపల్ కమిషనర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే సోదాలు కొనసాగుతున్నాయి. దర్శి, నరసరావుపేట, గుంటూరు, వినుకొండ, సత్తెనపల్లి ప్రాంతాల్లో ఆరు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు ఏసీబీ అధికారులు. ఈ సోదాల్లో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మహేశ్వర రావు ఎంత మొత్తంలో అక్రమార్జన చేశారన్న వివరాలను ఏసీబీ అధికారులు వెలువరించే అవకాశముంది.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో తమ విధులను నిర్వహించి పురస్కారం పొంది

» కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగస్తులుగా బహుమతులను తీసుకున్న
» గౌడ సంఘ ముద్దు బిడ్డలకు సన్మానాన్ని నిర్వహించిన వెల్దుర్తి గౌడ సంఘ సభ్యులు
» తమ విధులను నిర్వహిస్తూ గౌడ జాతి ప్రఖ్యాతిని ప్రపంచానికే చాటి చెప్పే విధంగానే .!!!
» తమ విధులను నిర్వహించాలని వెల్దుర్తి గౌడ సంఘ సభ్యులు ఆకాంక్ష...!!!





**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 1**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో, తపాలా కార్యాలయంలో 30 సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకుని పదవీ విరమణ పొందిన సందర్భంగా జగ్గా చంద్ర గౌడ్ , రేణుక మాత ఆలయానికి కిరీటాన్ని బహకరించిన మెడికల్ కొమ్మిరి శెట్టి శ్రీనివాస్, ఉత్తమ ఉద్యోగులుగా కలెక్టర్ చేతులమీదుగా ఉన్నత పురస్కారం పొందిన నాలా చెరువు సంపత్ గౌడ్, సాయికుమార్ గౌడ్ లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, వెల్దుర్తి మండల కేంద్రంలోని గౌడ కులస్తుల రేణుక దేవాలయం లోని ఆదివారం నాడు వారికి సన్మానాన్ని ఏర్పాటు చేశారు ప్రతి సంవత్సరం వివిధ సేవల్లో పురస్కారం పొందిన గౌడ సంఘం ముద్దుబిడ్డలకు సన్మానం చేయడం జరుగుతుందని స్థానిక వెల్దుర్తిడాక్టర్ నాల చెరువు వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో తపాలా కార్యాలయంలో పదవి విరమణ పొందిన సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన జగ్గాచంద్ర గౌడ్ ప్రముఖ వ్యాపారవేత్త మెడికల్ శ్రీనివాస్ రేణుకా మాత దేవాలయానికి రాగి కిరీటం బహుకరించిన సందర్భంగా,గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులుగా వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన నాలాచెరువు కిష్టా గౌడ్ తనయులు నాలాచెరువు సంపత్ గౌడ్, సాయి కిరణ్ గౌడ్ లను అత్యంత ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సంపత్ గౌడ్ సాయికుమార్ గౌడ్ తండ్రి మాట్లాడుతూ తమ తనయులను అతి కష్ట కాలంలో చదువులో ఉన్నత చదివించడం జరిగిందని తమ కష్టార్జితంతో చదివిన చదువులకు విలువలను ఇచ్చుకుంటూ వారు చదివిన చదువులకు నేడు వారికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో వారు కూడా వారి పదవులకు ఎంతో విలువలను ఇచ్చుకుంటూ వారి వీధి విధానాల నిర్వహణలో నిర్వహించడంతోని నేడు వారికి సమాజంలో గొప్ప గౌరవంతో వారు ఆశించని విధి నిర్వహణలో వారికి ఎంతో విలువలను దక్కడం ఎంతో గర్వ కారణమని తండ్రి నాలాచెరువు కిష్టా గౌడ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు నేటి సమాజంలో ప్రజా సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావించడం తమ తనయుల వలన వారికి దక్కిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాలు రావడమే ఎంతో కష్టంగా ఉందని అలాంటి తరుణంలో తమ తనయులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడమే కాకుండా వారు ప్రజల సేవ చేస్తేనే ప్రభుత్వ అధికారులు గుర్తించి వారికి ఉత్తమ ఉద్యోగస్తులుగా గుర్తించి పురస్కారాలను అందించిన అధికారులకు కృతజ్ఞతలుగా ఉంటామని వారు తెలియజేశారు ఆదివారం నాడు తమ కులస్తులు అయిన గౌడ సంఘ సభ్యులు తమ తనయులకు శ్రీ రేణుకా మాత ఆలయంలో సన్మానించినటువంటి సందర్భంలో వారు తపాలా సంస్థ కార్యాలయంలో 30 సంవత్సరాలుగా పనిచేసిన వెల్దుర్తి గౌడ సంఘ ముద్దుబిడ్డ చంద్ర గౌడ్ పదవి విరమణ పొందిన సందర్భంగా కూడా ఆయనకు సన్మానం చేయడం జరిగిందని గౌడ సంఘ కులస్తులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## భారీగా కాంగ్రెస్ లో చేరిన నాయకులు



**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 1:**
రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురు ఎన్టిపిసి ప్రాంతానికి చెందిన నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్‌టీపీసీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో 31, 33 డివిజన్‌లకు చెందిన సుమారు 30 మందికి పైగా ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న కాంగ్రెస్ పార్టీ పాలన, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలపై తీసుకుంటున్న నిర్ణయాలే పార్టీ బలోపేతానికి కారణమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని, ప్రతి కార్యకర్త ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై పూర్తి నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రేకుర్తి 20 డివిజన్లో బూత్ స్థాయి సమావేశం



**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 1**
కరీంనగర్ రేకుర్తి 20వ డివిజన్ లో డివిజన్ కన్వీనర్ గోదరి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ,పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి హాజరై మాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగింది అంటే కేవలం కేంద్రం నుండి నరేంద్ర మోడీ ఇచ్చిన నిధులతో మాత్రమే కరీంనగర్లోని డివిజన్లో అభివృద్ధి జరిగిందనీ ,కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని, కరీంనగర్లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్రం నుండి తీసుకొచ్చిన నిధులను బుక్లెట్ రూపంలో ప్రతి గడపగడపకు, ఇందిరమ్మ కాలనీ పేరు లక్ష్మీ గణపతి కాలనీలో ప్రారంభం చేయడం జరిగిందనీ, 20 డివిజన్లో ప్రతి గడపగడపకు చేర్చాలని కార్యకర్తలకు సూచన చేశారు. ఇట్టి కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ పొన్నాల రాము, ఎడమ సాయి, కో కన్వీనర్ రాహుల్ ,నరేందర్, జాడీ రాజు, బండారి శ్రావణ్ ,మల్లికార్జున్ ,ఉపేందర్ రమేష్ కొత్తపల్లి శంకర్ భాస్కరాచారి దేవజి రవీంద్ర చారి చరణ్ చందు ఐలయ్య కృష్ణమాచారి ఇస్లావత్ రవి, రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిఎల్లన్న ఇంటింటి ప్రచారం



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 01:**
రామగుండం కార్పొరేషన్ 57వ డివిజన్ అభ్యర్థి పాతపెల్లి లక్ష్మి ఎల్లన్న యాదవ్ గడప గడప తిరుగుతూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఎల్లన్న మాట్లాడుతూ గత 46వ డివిజన్ ఉన్నప్పుడు రామగుండంలో ఆదర్శవార్డుగా తీర్చిదిద్దానని, అంతేకాకుండా డివిజన్ ప్రజల కోసం కూరగాయల మార్కెట్, ఓపెన్ జిమ్ పార్కు నేను గెలిచాక రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ తో మాట్లాడి త్వరలో పనులు ప్రారంభించేసి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీఎన్జీవోల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జన్మదిన శుభాకాంక్షలు

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 1**
మున్సిపల్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జన్మదిన సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో టీఎన్జీవోల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల ప్రతినిధులు కమిషనర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, వెంకటేశ్వర స్వామి కండువా, శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.
ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు, స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు.



నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు, అనుక్షణం విశేష కృషి చేస్తున్న కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ప్రజలు--ప్రభుత్వ ఉద్యోగుల మధ్య సమన్వయ వారధిగా నిలుస్తూ, నగర అభివృద్ధికి వినూత్న నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్న కమిషనర్ నాయకత్వం అభినందనీయమని తెలిపారు. కరీంనగర్ నగరాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషి స్లాఘనీయమని, ఇలాంటి సేవలు మరింత కాలం కొనసాగించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టిఎన్జీవోలు ముద్రించిన డైరీని 2026 అందించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంఘము లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హర్వీందర్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి రాగి శ్రీనివాస్, ఏవీ రాజేశ్వరరావు, కర్ణాకర్, నారాయణ, పూర్ణచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50 వ డివిజన్లో ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టిన బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి బోయినపల్లి ప్రవీణ్ రావు.

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 1**
కరీంనగర్ పట్టణం 50 వ డివిజన్లో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి బోయినపల్లి ప్రవీణ్ రావు ఆదివారం రోజున ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ 2014 లో కేంద్రంలోఅధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కరీంనగర్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. కరీంనగర్కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని, గత 11 ఏళ్లుగా కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం వందల కోట్ల నిధులను కేటాయించిందన్నారు. నిధుల కేటాయింపు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసంమోడీ ప్రభుత్వం కేటాయించిన నిధుల గురించి గ్రహించి, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి అండగా నిలవాలని కోరారు.కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం, నగర రూపురేఖలు మార్చడానికి ప్రయత్నించింది మాత్రం కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వమనేది నగ్న సత్యమన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పగ్గాలు నాడు బీఆర్ఎస్ చేతిలో ఉన్న , బిజెపి అధికారం లో లేకపోయినా కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసమే నిరంతరం ఆలోచన చేసిందనీ, ఆ దిశగానే వందల కోట్ల నిధులతో కరీంనగర్ అభివృద్ధి కోసం కృషి చేసిన బీజేపీకి ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఒక అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో పట్టణం, 50 వ మరింత శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

# విచారణల పేరిట కెసిఆర్ పై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలు

**– కాంగ్రెస్ సర్కార్ కుట్రలను తిప్పి కొడతాం**
**– వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
కాంగ్రెస్ ప్రభుత్వం విచారణల పేరిట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పి కొడతామని వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. సిట్ అధికారులు కేసిఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో పట్టణంలోని కోరుట్ల రోడ్డు నుండి తిప్పాపూర్ బస్టాండ్



వరకు నల్ల కండువాలు ధరించి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ తప్పుడు కేసులతో,విచారణల పేరుతో కేసీఆర్ ను ఇబ్బంది పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి, కేవలం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధించడమే ధ్యేయంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదని తెలంగాణ కోట్లాది ప్రజల గుండె చప్పుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ గూడూరి ప్రవీణ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మశెట్టి విజయ్,రామతీర్థపు రాజు, సిరిగిరి చందు, మారం కుమార్, గూడూరి మధు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర పట్టణాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**– మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణ సమగ్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని మాజీ మంత్రి బిజెపి రాష్ట్ర నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని పద్మశాలి కళ్యాణమండపంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాజన్న క్షేత్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు కాషాయ జెండా ఎగరవేయడానికి అత్యంత అనుకూలంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. రాజన్నను ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా దర్శించుకున్న పవిత్ర క్షేత్రమని గుర్తు చేశారు. ?పట్టణ ప్రజలందరూ భారీ మెజార్టీతో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి పట్టణ ప్రగతికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు రెడ్డవేని గోపి, మాజి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నాయకులు లింగంపల్లి శంకర్, సిరికొండ శ్రీనివాస్, బండ మల్లేశం, వైభవ్ బాలరాజు,కోలా కృష్ణస్వామి, మార్త సత్తయ్యతో పాటు 28 వార్డుల బిజెపి అభ్యర్థులు, పట్టణ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కక్ష సాధింపు రాజకీయాలు మానుకో సీఎం రేవంత్ రెడ్డి

-సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కేసీఆర్ ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే అని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే ఈ సిట్ నోటీసులు జారీ చేసిందని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల కండువాలతో ర్యాలీగా బయలుదేరి కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ "రేవంత్ రెడ్డి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు--బిఆర్ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. వెంటనే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పందిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్‌కు గుర్తింపు ఉందని, ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ కు 60 లక్షల మంది కార్యకర్తల మద్దతుతో పాటు నాలుగు కోట్ల మంది ప్రజల ఆశీస్సులు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయంగా రేవంత్ రెడ్డిని బొంద పెడితే పాతాళానికి వెళ్లడం ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ మూర్ఖమైన రాజకీయ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఇది చట్టపరమైన విచారణ కాదని, పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని అన్నారు. అధికారం శాశ్వతం కాదు... అహంకారం అంతకంటే శాశ్వతం కాదు.. మీలాంటి ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు" అంటూ రేవంత్ రెడ్డిపై చింత ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సింగరేణి, సోలార్ టెండర్లు, ఇతర అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ సిట్ నోటీసుల డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల అమలు చేతకాక, ప్రజల కడుపు నింపలేక అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, డాక్టర్ శ్రీహరి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, షేక్ రషీద్, మల్ల గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 57వ డివిజన్‌లో బూరుగు వంశీకృష్ణ ఇంటింటి ప్రచారం



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 01:** 57వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బూరుగు వంశీకృష్ణ భారీ సంఖ్యలో మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్‌లోని పలు ప్రాంతాలను సందర్శించి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో తనను అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, మహిళలు, డివిజన్ పెద్దమనుషులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం

-మహిళలకు 2500 పెన్షన్ ఏమైంది
-కేసీఆర్ కిట్టు ఎందుకు మాయమైంది
-ఓట్ల కోసం వచ్చే కాంగ్రెసోళ్లని నిలదీయండి
-జోగిపేట 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పట్లూరి శివశేఖర్





**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):** ప్రస్తుతం జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా గులాబీ దండు సిద్ధమైందని అందోలు-జోగిపేట మున్సిపల్ 13వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బరిలో నిలిచిన పట్లూరి శివశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పథకాలు అధికారంలోకి వచ్చక అవి అమలు ఎందుకు చేయలేకపోతున్నారని, అసలు ఆ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహాలక్ష్మి కింద 2,500 పెన్షన్లు, కేసిఆర్ ఇచ్చే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లకు అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీలు ఎందుకు అమలుకు నోచుకోలేకపోతున్నాయని ఆరోపిస్తూ ఇది ప్రజలను మోసం చేసే హామీలు కావా అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళలు ప్రసావిస్తే కేసీఆర్ కిట్టును బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని ఇప్పుడు అది పేరు తెలియకుండా మాయమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగే మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెసోళ్లను ఓటరు ప్రశ్నిస్తూ నిలదీయాలని సూచించారు. ఏది ఏమైనా అందోలు-జోగిపేట మున్సిపల్ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన భీమా వ్యక్తం చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి ఆగం కాకుండా కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

– రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

# సంక్షేమ సంఘానికి స్థలం అప్పగింత



**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 1:** ఒక గుంట తన స్వంత పట్టా భూమి అన్నపూర్ణ కాలనీ వద్ద ది రిజిస్ట్రేషన్ ఎన్టిపిసి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం(రేవా)కు కల్వల రాజమల్లు పూర్తి చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాజమల్లు తన భార్య పుట్టిన రోజు సందర్భంగా తమ కుటుంబ సభ్యుల సమక్షంలో రేవా సభ్యులకు తన నివాసానికి ఆహ్వానించి డాక్యుమెంట్స్ రేవా అధ్యక్షులు ఆకుల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి సత్తు ముత్యాలు కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో తిరుమల సురేందర్, దుర్గం నర్సయ్య, కొమ్ము గోపాల్, పోచయ్య, లాలయ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఇందుకు రాజమల్లు కుటుంబ సభ్యులకు రేవా సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయి

– సామాన్యునికి ప్రయోజనం లేని బడ్జెట్
– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని, మరోమారు రాష్ట్రానికి అన్యాయం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కేంద్ర బడ్జెట్ పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందిస్తూ బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం దారుణం అన్నారు. చాలా సార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు ఎంపీలు ఎన్ని సార్లు కలసి ప్రధానిని విన్నవించుకున్న రాష్ట్రాన్ని విస్మరించారని మండిపడ్డారు. కేవలం కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా సామాన్యుడి నడ్డి విరిచేలా ఉందన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు,మూసి అభివృద్ధికి నిధులు కోరిన ఇవ్వలేదన్నారు. కేవలం ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు,మిత్ర పక్షాలకు మాత్రమే నిధులు కేటాయించారని ఆరోపించారు. బయోఫార్మా అంటే ముందుగా గుర్తుకు రావాల్సింది తెలంగాణ అని హైదరాబాద్ పరిసరాల్లో ఎలక్ట్రానిక్ ఎకో సిస్టమ్ విస్తరించి ఉంది, కానీ బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారని క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తే బడ్జెట్‌లో స్పోర్ట్స్ విభాగంలోనూ తెలంగాణకు కేటాయింపులు లేవన్నారు. తెలంగాణ నుండి 8 మంది ఎంపీలు ఉన్న రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.



# స్థానికేతరుడు వద్దు స్థానికుడు ముద్దు

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 01:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ జనగామ మండలంలోని జిఎం కాలనీలో స్థానిక అభ్యర్థినే గెలిపించుకోవాలని డివిజన్ ప్రజలు ముక్తకంఠంతో ప్రకటించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ నుండి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున పోటీ చేస్తున్న గుండబోయిన స్వప్న స్థానిక అభ్యర్థిని గెలిపించుకుంటామని 7వ డివిజన్ ప్రజలు స్పష్టంగా తెలియజేశారు. స్థానిక డివిజన్‌లో వలసవాదులకు అవకాశం లేకుండా, ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన స్థానిక అభ్యర్థినే గెలిపించుకోవాలన్న సంకల్పంతో ప్రజలు ఏకమవుతున్నారు. మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, రోడ్లు, త్రాగునీటి సమస్యలు వంటి స్థానిక సమస్యలపై పట్టు ఉన్న నాయకత్వం అవసరమని డివిజన్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఈ నేపథ్యంలో ఆదివారం జనగామ మండలంలోని 7వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి గుండబోయిన స్వప్న గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ మద్దతును తెలిపారు. 7వ డివిజన్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక అభ్యర్థిగా గుండబోయిన స్వప్నను గెలిపించుకోవడమే తమ లక్ష్యమని డివిజన్ ప్రజలు వెల్లడించారు.

# ఎ.ఎన్.సి పాటశాలలో వాగ్దేవి కరీంనగర్ నృత్య పాఠశాల వారి సంగీత పరీక్ష నిర్వాహణ





**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 1**

కరీంనగర్ జిల్లాలోని SVJC గ్రూప్ ఆఫ్ స్కూల్ ఎ.ఎన్.సి. లో సంచలన సంగీతం 2 డ్యాన్స్ హైదరాబాద్ ఆద్వర్యంలో ప్రాచీన కలా కేంద్ర చండీఘర్ విశ్వవిద్యాలయం ప్రారశీబిక్ పార్ట్-2 పరీక్ష ని వాగ్దేవి నృత్య పాటశాలవారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన ఎస్వీజేసీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరికృష్ణ, వంగల, సంతోషరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పరీక్షలో వివిధ పాఠశాలల విద్యార్థులు సుమారు 150 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికీ సంగీత గురువు టి. సేతురామన్ శ్వేత విచ్చేసారు .ఎ.ఎన్.సి పాటశాల యాజమాన్యం సంగీతం అనేది ఒక గొప్ప అనుభూతిని కలిగించే సాధనశీ అని ప్రతి విద్యార్థి తల్లితండ్రులు విద్యార్థులు తమ పిల్లలకి సంగీతం కూడా నేర్పించాలని కొరుకున్నారు. పరీక్షలో పాల్గొన్న ఎ.ఎన్.సి పాటశాల విద్యార్థులని యాజమాన్యం అభినందించారు. సంగీతం మాస్టర్ సేతురామన్ శ్వేతని శాలువతో మెమెంటోతో సత్కరించారు

# గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలి

– మహా జాతర ఏర్పాట్లపై ఉద్యోగులతో ఈవో సమీక్ష



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

గత మహాశివరాత్రి జాతర అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఏర్పాటు చేయాలని రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఉద్యోగులకు సూచించారు. ఆదివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 14 నుండి 16 వరకు జరుగు మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఉద్యోగులతో ఈవో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆలయ సిబ్బందికి సూచించారు. ఇటీవల నిర్వహించిన సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఆలయ ఉద్యోగులు సమన్వయంతో విధులు నిర్వహించి, భారీ సంఖ్యలో వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతరను విజయవంతం చేసినందుకు సిబ్బందిని అభినందించారు. మహాశివరాత్రి జాతరను సమర్థవంతంగా, సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా పనిచేసి, మహాశివరాత్రి జాతరను విజయవంతం చేయాలని ఈవో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ రాజేష్, డిఈ మధు రఘునందన్, ఏఈఓలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జయకుమారి, అశోక్ కుమార్, సూపరిండెంట్లు శ్రీకాంతాచారి, గుట్ట రాజు, విజయకుమార్ తదితరులున్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం ఫిబ్రవరి 2, 2026

# తెలంగాణలో కేసీఆర్ రాజ్యాంగం ముగిసింది

- సిఎల్పీ కార్యాలయంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మీడియా సమావేశం
- మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు,**
తెలంగాణలో కేసీఆర్ రాజ్యాంగం ముగిసింద ని కేసీఆర్ కు నిబద్ధత, నిజాయితీ ఉంటే కడిగిన ముత్యంలా బయటకు రండినీ సొంత కూతురు ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించింద ని తెలిపారు ధరణి పెట్టి భూములు, రియల్ ఎస్టేట్ వ్యవస్థను ఆగమాగం చేసింది నిజం కదా
రాష్ట్రంలో కేసీఆర్ రాజ్యం నడుస్తుందని అనుకుంటున్నారు. ఇప్పుడు నడుస్తుంది అంబేద్కర్ రాజ్యాంగమే.అసెంబ్లీ, పార్లమెంట్, సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పిన ఆ పార్టీ నేతలు మారడం లేద ని అన్నారు ఫోన్ ట్యాపింగ్ అనేది చిన్న విషయం కాదు! ఇది దొంగతనాల కంటే, హత్యల కంటే కూడా ప్రమాదకరమైన నేరం.అని ఇదీ నేరుగా ప్రజాస్వామ్యంపై దాడి..! ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛపై జరిగిన ఘెరమైన దాడి.తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ దేశంలోనే అత్యంత దుర్మార్గమైన చర్య. ఈ చర్య వల్ల తెలంగాణ ప్రతిష్ట దేశవ్యాప్తంగా దిగజారింద ని మండిపడ్డారు మొదట ఒక విషయం స్పష్టంగా చెప్పాలి. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు కక్షసాధింపు కోసం కాద ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి, మంత్రులకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్‌గారిపైగానీ, ఆయన కుటుంబ సభ్యులపైగానీ వ్యక్తిగత కక్ష సాధించాలనే ఉద్దేశం లేదు. ఇదీ పూర్తిగా చట్టబద్ధమైన విచారణ. నిజం బయటకు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.రా×దీ కార్యాలయంలో పరికరాలు మాయం కావడం, ఫైళ్లను ధ్వంసం చేయడంపై అడిషనల్ ఎస్పీ ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింద ని అన్నారు



పంజాగుట్ట పోలీసుల విచారణలో హార్ట్ డిస్క్‌లను కట్టర్లతో కట్ చేసి కొన్నింటిని కొన్నింటిని మూసీలో, మరికొన్నింటిని అడవుల్లో పడేశారన్న విషయం బయట పడింది. ఇవి ఆరోపణలు కావు..పోలీసుల విచారణలో బయటపడ్డ నిజాలు. ఈ స్థాయిలో ఆధారాలు లభించిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్-రా×ు ఏర్పాటు చేసింద ని వివరించారు
దేశ భద్రత కోసం, ఉగ్రవాదాన్ని అడ్డుకోవడం కోసం ఫోన్ ట్యాపింగ్. ఇక్కడ ఫోన్ ట్యాపింగ్ చేసింది వేరు..! కానీ తెలంగాణలో జరిగింది ఏమిటి..సామాన్య ప్రజల ఫోన్లు, వ్యాపారుల ఫోన్లు, జర్నలిస్టుల ఫోన్లు, సినీనటుల ఫోన్లు, చివరికి భార్యభర్తల ఫోన్లు ట్యాప్ చేయడం ఎంత నీచమైన చర్యఇది రాజ్యాంగ విరుద్ధం. ఇదీ ప్రజల ప్రైవసీపై చేసిన నేరం. తప్పు చేయకపోతే డిసెంబర్ 4న రా×దీ ఆఫీసులో సీసీ కెమెరాలు ఎందుకు ఆఫ్ చేశారు 42 హార్డ్ డిస్కలను ఎందుకు ధ్వంసం చేశారు వందల ఫైళ్లను ఎందుకు నాశనం చేశారు ముఖ్యమంత్రి అనుమతి లేకుండా ఇజ్రాయెల్ నుంచి పరికరాలు తెచ్చి ఇంత పెద్ద ఎత్తున ఫోన్ ట్యాపింగ్ చేయడం సాధ్యమా ఈ ప్రశ్నలకు కేసీఆర్ సమాధానం చెప్పాల ని ఎంత పెద్ద నాయకుడైనా చట్టానికి అతీతుడు కాదు..జయలలిత, లాలూప్రసాద్, యడ్యూరప్ప వంటి నేతలపై కేసులు నమోదు అయ్యాయి. వారు చట్టాన్ని గౌరవించి విచానరణను ఎదుర్కొన్నారు. దేశంలో విచారణలు చేసినట్లే రాష్ట్రంలో విచారణ చేస్తున్నార ని బీఆర్ఎస్ ఓడిపోయింది కాబట్టే పరికరాలను ధ్వంసం చేశారు. అదే వారు గెలిచుంటే ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతూనే ఉండేద ని అన్నారు తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారు.అదీ తెలంగాణ ఓటమి కాదు! తెలంగాణ ఆత్మ విజయం! ప్రజల స్వేచ్ఛను, గౌరవాన్ని కాపాడటానికే ఈ విచారణ జరుగుతుంది. ఎంతటి వారైనా చట్టాన్ని గౌరవించాల్సిందే. అని తెలిపారు

# కరీంనగర్ మేయర్, 3 చైర్మన్ పీఠాలు బీజేపీవే

- అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం
- గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం
- గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లు
- టిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం
- తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- తప్పుడు ప్రచారాలు నమ్మకండి
- డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలించండి
- కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంఛార్జీలు, కన్వీనర్లు, కో కన్వీనర్ల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

**కరీంనగర్ ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు,**
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠంతోపాటు 3 మున్సిపాలిటీల్లో చైర్మన్ స్థానాలను బీజేపీ విజయం



కైవసం చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సర్వేల్లో వెల్లడైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకే టిక్కెట్ల విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్ లో 80 శాతంపైగా టిక్కెట్లు వారికే ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గెలిచే అవకాశం లేని మిగిలిన స్థానాల్లో మాత్రమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆయా చోట్ల టిక్కెట్లు రాని బీజేపీ కార్యకర్తలు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. నామినేటెడ్ పోస్టులతోపాటు పార్టీ పదవులిచ్చి వారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తొందరపడి ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు.
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు కరీంనగర్ లోని శుభం కన్వెన్షన్ లో కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంఛార్జీలు, కన్వీనర్లు, కో కన్వీనర్ల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి, పార్టీ సీనియర్ నేతలు సాయిని మల్లేశం, గుజ్జ శ్రీను, ఇనుగొండ నాగేశ్వరరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులవల్లనేని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ఆగకూడదంటే బీజేపీకి ఓటేసి ఆశీర్వదించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం చేయాలని కోరారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేసే బాధ్యత కార్యకర్తలదేనన్నారు. టిక్కెట్ ఆశించి భంగపడిన కార్యకర్తలను సముదాయించి డివిజన్ లో బీజేపీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేసేలా చూడాలని కోరారు.

# నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు,**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహావీర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు కాలనీ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సంగం మల్లేష్ గారిని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారి తో కలిసి శాలవతో సన్మానించి,అభినదించిన ్రూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ
ఈ సందర్భంగా ్రూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ మహావీర్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా మహావీర్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల



కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాలో అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ్రూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. మహావీర్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ్రూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో సమ్మారెడ్డి, చిన్నోళ్ల శ్రీనివాస్, గోపాల్, వీరేషం, హరీష్, వెంకటేష్, మల్లేష్,ాూవీ శ్రీను, శ్యామ్, నరసింహ, రాఘవయ్య, కటిక రవి, వెంకటేష్, రాంచందర్, ప్లంబర్ శ్రీను, నారాయణ, ఆంజనేయులు, మహేష్, సుధాకర్, వెంకట్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## దూల్పేట్ లో 30. 15 కేజీల గంజాయి స్వాధీనం..

- 12 మంది పై కేసు నమోదు..
- నలుగురి అరెస్ట్.

**హైదరాబాద్ ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు,**
ఒరిస్సా కు చెందిన కొందరు వ్యక్తులు వివిధ పట్టణాల్లో భవనాలు అద్దెకి తీసుకొని ఒరిస్సా నుంచి తీసుకు వచ్చినటువంటి గంజాయిని అమ్మకాలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి ముఠాను ఎస్ టి ఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో 30. 15 కేజీల గంజాయిని స్వాధీనం



చేసుకున్నారు. దూల్పేట్ రహీంపుర శివలాల్ నగర్ లోని 13-2367/ూ/1266 నివాసములో అద్దెకు ఉంటున్న ఒరిస్సా గజపతి జిల్లా రంప పంచాయతీ నుంచి తీసుకు వచ్చిన 30 కేజీల గంజాయిని అమ్మకాలకు సిద్ధం చేస్తున్న క్రమంలో ఎస్టిఎఫ్ ఏ టీం పట్టుకున్నారు. ఈ కేసులో 12 మంది పై కేసు నమోదు చేశారు నలుగురిని అరెస్ట్ చేశారు. ఎం సంగీత్ సింగ్ జె హరికృష్ణ సునీల్ సింగ్ లను అరెస్ట్ చేశారు. ఈ కేసులో మాన్విసింగ్ చరణ్ నందిని సింగ్ శిల్పా భాయ్ దుర్గా సింగ్ నందిని రాజబాబు సిటిలే సింగులు నిందితులుగా ఉన్నారని సమాచారం మేరకు వీరుపై కూడా కేసు నమోదు చేసినట్లు వీరంతా..పరారీ లో ఉన్నట్లు అంజిరెడ్డి తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 15 లక్షలకు పైగా ఉంటుందని అంచనా వేశారు. 30 కేజీల గంజాయిని నలుగురు నిందితులను దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు అంజిరెడ్డి తెలిపారు.

# ఎన్ డి పి ఎల్ మద్యం పట్టివేత..

**ఢిల్లీ గోవాకు చెందినటువంటి 66 మద్యం బాటిల్ల సీజ్.**




**హైదరాబాద్ ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు,**
శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి ఎన్డిపిఎల్ మద్యం వస్తుందని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ సి టీం సిఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద వాహనాలను తనిఖీలు చేపట్టారు. వాహనాల్లోంచి ఢిల్లీ గోవాకు చెందినటువంటి 66 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం బాధ్యులను స్థానిక మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ డ్రైవ్... 340 మందిపై కేసులు



**హైదరాబాద్ ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు,**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 340 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 275 ద్విచక్ర వాహనదారులు, 14 ఆటోలు, 48 కార్లు, 03 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --- 273 మంది 35 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 46 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 21 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (26.01.2026--31.01.2026)లో మొత్తం 257 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 12 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 240 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు

# అన్నదాతకు 'బడ్జెట్' భరోసా: సాగు రంగానికి కేంద్రం పెద్దపీట

హైదరాబాద్: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు పూర్తి భరోసా కల్పించేలా ఉందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



2013-14లో కేవలం 21,933 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, నేడు సుమారు ఎనిమిదింతలు పెరిగి 1.62 లక్షల కోట్లకు చేరడం శుభపరిణామం.
తెలంగాణ పత్తికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రత్యేక 'టెక్స్‌టైల్ క్రాప్ మిషన్'ను ప్రకటించడం, రాష్ట్రంలో కొత్తగా క్వాలిటీ టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటు కు పూనుకోవడం అభినందనీయం.
నూనెగింజల జాతీయ మిషన్ కింద తెలంగాణలోని ఆయిల్ పామ్ తోటలకు భారీగా సబ్సిడీలు అందనున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ సోయాబీన్ సాగుకు కూడా ఊతం అందనుంది
ఖమ్మం, వరంగల్ మిర్చి రైతులకు, నిజామాబాద్ పసుపు రైతులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఎగుమతి చేసుకునేలా అగ్రి ఎక్స్‌పోర్ట్ జోన్ లకు నిధుల కేటాయింపు జరిగింది.
హైదరాబాద్‌లోని ఐఐఎంఆర్ (××వీ=) కు నిధుల పెంపు ద్వారా తెలంగాణ చిరుధాన్యాల 'శ్రీ అన్న' సాగులో దేశానికే దిక్సూచిగా మారనుంది.
డిజిటల్ వ్యవసాయం: 60 లక్షల మంది రైతులకు డిజిటల్ నమోదు ద్వారా పట్టా రైతులతో పాటు కౌలు రైతులకు కూడా సులభంగా రుణాలు అందనున్నాయి.

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బడ్జెట్

- రాష్ట్రాల ఆర్థిక స్వావలంబన లేనిదే దేశాభివృద్ధి సాధ్యమా..
- తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానిది వివక్షాపూరిత సమాఖ్య ధోరణి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్ ఫిబ్రవరి1 భారతీయ వెలుగు

"భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 ప్రకారం.. ఇండియా అంటే రాష్ట్రాల సమూహం . రాష్ట్రాల ఆర్థిక స్వావలంబన లేనిదే దేశాభివృద్ధి సాధ్యపడదని రాజ్యాంగం చెబితే, కేంద్రం మాత్రం ఈ బడ్జెట్ లో ఆ మూలసూత్రాన్నే విస్మరించింది" అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విమర్శించారు. దేశ జీడీపీలో 5 శాతానికి పైగా వాటాను కలిగి ఉన్న తెలంగాణ గురించి బడ్జెట్ ప్రసంగంలో ఒక్కసారి కూడా ప్రస్తావించకపోవడం గర్హనీయమని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం తరచూ వల్లించే "సబ్ కా సాథ్ – సబ్ కా వికాస్" అనే నినాదం "తెలంగాణ" విషయంలో కేవలం నీటి మూటలేనని మరోసారి ఈ బడ్జెట్ లో స్పష్టం అయ్యిందన్నారు. ఓ వైపు అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం ఉంటుందని చెబుతూనే, మరోవైపు నిధుల కేటాయింపుల్లో "తెలంగాణ" పట్ల రాజకీయ వివక్ష చూపడం రాజ్యాంగ నైతికత అనిపించుకోదని హితవు పలికారు. "బడ్జెట్ అనేది ఆర్థిక హేతుబద్ధత ఆధారంగా రూపొందించాలి. కానీ... కేంద్రం రాజకీయ అనుకూలతకు ప్రాధాన్యతనిచ్చి తాజా బడ్జెట్లో తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది" అని వివరించారు. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో తెలంగాణకు రూ. 22,782 కోట్లు వస్తాయని అంచనా వేయగా, ఆర్థిక సంవత్సరం ప్రారంభమై 10 నెలలు గడుస్తున్నా అందింది కేవలం సుమారు రూ. 4,000 కోట్లు మాత్రమే. అంటే రావాల్సిన దాంట్లో 20 శాతం కూడా అందలేదు. ఇది తెలంగాణ పట్ల కేంద్రం చూపుతున్న ఆర్థిక అణచివేత (ఖీఅంఝుత్రీ ాబజూజూతీవంంఅశీఅ) కు ఇది మరో సాక్ష్యం" అని వెల్లడించారు. "రాజ్యాంగం ప్రకారం కేంద్ర, రాష్ట్రాల మధ్య వనరుల పంపిణీ అనేది సమ న్యాయంగా (జునబఝుఎత్రీవ ఐఅర్‌తీఅఎబ్‌అశీఅ) జరగాలి. కానీ, సహకార సమాఖ్య (జశీశీజూవతీఖ్అజవ ఖీవసవతీఝుత్రీఅంఎ) సూత్రాలకు విరుద్ధంగా "తెలంగాణ" పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షాపూరిత సమాఖ్య ధోరణిని ప్రదర్శిస్తోందని తాజా బడ్జెట్ మరోసారి రుజువు చేసింది" అని అన్నారు. "రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, మెట్రో ఫేజ్ -- 2, గోదావరి -- మూసీ అనుసంధానం, బందరు పోర్టు–హైదరాబాద్ డ్రైపోర్టు మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే, నాలుగు కొత్త విమానాశ్రయాలు, రైలు కనెక్టివిటీ మెరుగుదల, విభజన చట్టంలోని పెండింగ్ హామీల అమలుకు నిధులు కేటాయించాలని మేము పలుమార్లు కోరినా పట్టించుకోకపోవడం ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలభిస్తోన్న వివక్ష పూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనం" అని ఆందోళన వ్యక్తం చేశారు. "హై స్పీడ్ రైల్ కారిడార్స్"తో "తెలంగాణ"కు మమ అనిపించిన కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత వైఖరిపై తెలంగాణ నుంచి బీజేపీ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న 8 మంది ఎంపీలు ఈ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. ఇకనైనా కేంద్రం తన ధోరణిని వీడి, రాజ్యాంగబద్ధమైన సమానత్వం పాటించాలని కోరారు.

# ఢిల్లీ ఒత్తిళ్లకు తలొగ్గని వ్యక్తి కెసిఆర్,

- కెసిఆర్ గారి సీట్ విచారణ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు,

ఢిల్లీ ఒత్తిళ్లకు తలొగ్గని వ్యక్తి కెసిఆర్, అని తెలంగాణ కోసం సాగిన సుదీర్ఘ పోరాటంలో సెకను కాలం కూడా పక్కకు తప్పుకోని ధీశాల ని తెలిపారు ఈ రాష్ట్రం కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయని వ్యక్తి కెసిఆర్ అని దుష్ట శక్తులకు వ్యతిరేకంగా పర్వతంలా నిలబడిన మనిషి కేసీఆర్ అని మీ చిల్లర రాజకీయాలకు, నీచమైన ఎత్తుగడలకు ఆయన ఈరోజు వణికిపోయే వ్యక్తి కాదు.కేసీఆర్ అజేయుడు.మూర్ఖులు చరిత్రను సృష్టించడం పక్కన పెడితే.. కనీసం చరిత్రను అర్థం కూడా చేసుకోలేర ని అన్నారు ఆయన పేరు వింటేనే మీకు వణుకు పుడుతుంద ని ఆయన పేరు ఎత్తే స్థాయి కూడా మీకు లేద ని మీరు ఈరోజు ఎంత విషం చిమ్మినా.. ఆయనను ఎవరూ ఏమీ చేయలేరు.కెసిఆర్ అంటే తెలంగాణ చరిత్ర.. ఆ చరిత్రలో మీరు కనీసం ఒక చిన్న ఫుట్‌నోట్ కూడా కాలేరు.అని చెప్పారు

# బిఆర్ ఎస్ అంటే బ్లాక్ మెయిల్ రాష్ట్ర సమితి

- గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ ఫిబ్రవరి 01 భారతీయ వెలుగు,

బిఆర్ ఎస్ అంటే బ్లాక్ మెయిల్ రాష్ట్ర సమితి అని గత బిఆర్ ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అరాచక పాలనపై విచారణలు ఫోన్ ట్యాపింగ్ లో ప్రమేయం ఉన్నటువంటి నేతలు విచారణ ఫోన్ ట్యాపింగ్ ఘోరమైన నేరం అని చెప్పారు కేటీఆర్ హరీష్ సంతోష్ మాదిరి కేసీఆర్ కి సిట్ నోటీసులు విచారణ అని కేసీఆర్ విచారణను భూతద్దంలో చూడటం హాస్యాస్పదం కేసీఆర్ నీతిమంతుడనీ , అన్యాయమని అనడం గగ్గోలు పెట్టడం సరైంది కాదని కేసీఆర్ రాజరిక పాలనలో ఉన్నామనే భ్రమలో ఉన్నారు.చట్టం ముందు అందరూ సమానులే చట్టం తన పని తాను చేసుకుంటే పోతుంటే నిందలు వేయడం విచారకరం అని అన్నారు చట్టం ఎవరికి చుట్టం కాద ని గతంలో శిబూ సోరెన్, మాయావతి, జయలలయిత, లాలు ప్రసాద్ యాదవ్, యడ్డీరప్ప లాంటి ముఖ్యమంత్రులు విచారణ లు ఎదురొక్కరు టెలిగ్రాఫ్ యాక్ట్ ప్రకారం విపత్కర పరిస్థితుల్లో మాత్రమే ఫోన్ ట్యాపింగ్ చేసే అవకాశం ఉందని అంటున్నారు కేసీఆర్ ఆజ్ఞ లేనిదే ఫోన్ ట్యాపింగ్ జరగలేద ని పారిశ్రామిక వేత్తలు, సినీతారల ఫోన్ ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేశారు ఫోన్ ట్యాప్ తో భార్య భర్తల సంసారాల్లో తొంగి చూశా రాని స్వాతి ముత్యం మాదిరి సెంటి మెంట్ డ్రామాలు ఆడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరు ప్రజా యుద్ధ నౌక గద్దర్ ను 70 ఏళ్ల వయసులో ప్రగతి భవన్ ముందు 7 గంటకు వెయిట్ చేయించిన విషయం మరిచిపోయావా అని చెప్పారు తలుపులు బద్దలు కొట్టి కోదండ రామ్ ను తీసుకెళ్లినవుడూ వయసు గుర్తుకు రాలేదా ఫోన్ ట్యాపింగ్ లో ఉన్నవారు ఎంతంటి వారైనా శిక్షర్హులే నోటీసులు ఎవరికైనా పర్మనెంట్ అడ్రస్ కి ఇస్తార ని అన్నారు సిట్ ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉంద అని కేసీఆర్ విచారణ లో రాజకీయ దురుద్దేశం లేదు సోనియా గాంధీ విచారణకు కేసిఆర్ విచారణకు ఏం సంబంధంఅని ప్రశ్నించారు

# పీజీ హాస్టల్‌లో ల్యాప్‌టాప్ చోరీల గుట్టురట్టు

హైదరాబాద్ ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు,



దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బహదూర్‌పల్లి ప్రాంతంలో పీజీ హాస్టళ్లను లక్ష్యంగా చేసుకుని జరిగిన వరుస ల్యాప్‌టాప్ దొంగతనాల కేసును ఛేదించినట్లు దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, మొత్తం ఏడు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.వివరాల్లోకి వెళ్తే.. బహదూర్‌పల్లి లోని ఓ పీజీ హాస్టల్‌లో జనవరి 24వ తేదీ తెల్లవారుజామున చోరీ జరగగా, రెండు ల్యాప్‌టాప్‌లు అపహరణకు గురయ్యాయి. అదే ప్రాంతంలో జనవరి 26వ తేదీ తెల్లవారుజామున మరోసారి పీజీ హాస్టల్‌లోని వివిధ గదుల నుంచి మొత్తం ఏడు ల్యాప్‌టాప్‌లు దొంగిలించబడ్డాయి. ఈ ఘటనలపై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.దర్యాప్తులో భాగంగా, దుండిగల్ పోలీస్ స్టేషన్ క్రైం టీం ఈ రోజు సాయంత్రం 7 గంటల సమయంలో బహదూర్‌పల్లి ఎక్స్‌రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతడే చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి రెండు ల్యాప్‌టాప్‌లు, రిసీవర్ వద్ద నుంచి ఐదు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గంగనమోని అన్వేష్ కుమార్ (20)ను, రిసీవర్‌గా మయూర్ అశోల్ మేవాడా (46)ను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ల్యాప్‌టాప్‌ల మొత్తం విలువ సుమారు .3.50 లక్షలు ఉంటుందని తెలిపారు.

## దేశాయిపేటలో ఉచిత వైద్య శిబిరం: 200 మందికి పరీక్షలు





కరీంనగర్ ఫిబ్రవరి 01 భారతీయ వెలుగు.

చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో వజ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచ్, బీజేపీ నాయకులు గుంట రవి పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది.

ప్రముఖ ఛాతి వ్యాధి నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్, డాక్టర్ నల్ల దిలీప్ లు సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా ఛాతి,శ్వాస సమస్యలు, జ్వరం, కీళ్ల నొప్పులు, రక్తపోటు, మరియు మధుమేహం వంటి రుగ్మతలతో బాధపడుతున్న వారికి తగిన చికిత్స అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.జనరిక్ మందులను వినియోగించుకోవాలి: గుంట రవిఈ సందర్భంగా గుంట రవి మాట్లాడుతూ, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో నడుస్తున్న జనరిక్ మెడికల్ షాపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

"కేంద్ర ప్రభుత్వం అందించే జనరిక్ మందులు బయట మార్కెట్ ధరలో కేవలం 10 నుంచి 25 శాతం ధరకే లభిస్తున్నాయని చొప్పదండి రైతు. సహకార సంఘం ఎటువంటి లాభాపేక్ష లేకుండా వీటిని అందిస్తోంది. ప్రజలు ఖరీదైన మందుల వైపు వెళ్లకుండా, తక్కువ ధరకే నాణ్యమైన మందులు లభించే జనరిక్ షాపులను ప్రోత్సహించాలి అంటూ ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లకొండ తిరుమల–కొమురయ్య, సింగిరెడ్డి అశోక్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, కొలిపాక మల్లేశం, వెల్మ హన్మంతరెడ్డి, చంటి బాబు, గంగస్వామి, వెల్మ లత, సుద్దాల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విస్తృత బందోబస్తు

హైదరాబాద్ ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు



రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి 6 వరకు యెల్లంపేట్, రావల్కోల్, రాజబొల్లారం తండా మున్సిపాలిటీ పరిధిలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

ఇందులో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దుండిగల్ పోలీస్ సిబ్బంది, జోనల్ ఫోర్స్‌తో కలిసి రావల్కోల్ గ్రామ పరిధిలో వాహనాల తనిఖీలు, ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు విజిబుల్ పోలిసింగ్ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## చర్లపల్లి వద్ద విషాద ఘటన తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

**రైలుకింద పడి బలవన్మరణం**

నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం తెల్లవారుజామున చర్లపల్లి – ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్‌పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## కాంగ్రెస్ అభ్యర్థులకు బిఫారాలు పంపిణీ



**సంగారెడ్డి, సదాశివపేట, జోగిపేట మున్సిపాలిటీ ల కాంగ్రెస్ అభ్యర్థుల బిఫారాలు అందించిన డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

హైదరాబాద్ ఫిబ్రవరి 1 భారతీయ వెలుగు,

సదాశివపేట మున్సిపాలిటీ లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి బిఫారాలు అందజేశారు. అభ్యర్థులు తమ బిఫారాలు సమర్పించేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో రెండు రోజులు ముందుగానే కాంగ్రెస్ అభ్యర్థులకు బిఫారాలు పంపిణీ చేశారు. టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు జార్జ్, సీనియర్ నాయకులు బొంగుల రవి,సంతోష్, కిరణ్ గౌడ్ ల సమక్షం లో నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి మున్సిపాలిటీ బిఫారాలు అందజేశారు. సదాశివపేట మున్సిపాలిటీ కి సంబంధించిన బిఫారాలను సిడిసి ప్రెసిడెంట్, సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి లకు అందజేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచన మేరకు జోగిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థుల బిఫారాలను మంత్రి వ్యక్తిగత సహాయకుడు హన్మండ్లు కు డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అందజేశారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131